## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంద్రూస్ దావల, గుంటూరు | 4 |
| సువార్తికుడిగా జాన్‌డేవిడ్ | అరుణ్‌కుమార్ కె. మహంతి, సి. హెచ్. పేట | 6 |
| సాక్ష్యము | శ్రీమతి యస్.పార్వతి చంద్రశేఖర్,చీరాల | 8 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 10 |
| గిద్యోనీయులు | హన్నాకృప డెస్క్ | 12 |
| ఎక్కడ ప్రేమ ఉన్నదో... | లియో టాల్‌స్టాయ్ | 13 |
| జనవరి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| మతమార్పిడి వాస్తవమా? | గుండాబత్తిని, విశాఖ | 20 |
| యేసుప్రభువు మా ఇంటికొచ్చారు | గుండాబత్తిని | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

| | |
|---|---|
| ఆన్‌లైన్ అకౌంట్ నెం. : | **10957294362** |
| బ్రాంచి నెం. | : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| అకౌంట్ హోల్డర్ | : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు |
| సెల్ | : 9866 716 506 |

# HANNA KRUPA®

## Christian Devotional Monthly Magazine


**సంపుటి : 13** **సంచిక : 7/2012**


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


**క్రమ సంఖ్య : 151**



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannahkrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge : K. Vani Jessi**

# జీవనమంత్రము...



మానవుని జీవితం అతని శరీరాకృతిని బట్టి కాక మానవ మనస్సుతో నడిపించబడుతుంది. ఈ మనస్సు మనం ఇచ్చే తర్ఫీదును బట్టి నడుస్తుంది. మనం – అంటే కనపడే గుడారం (శరీరం) నందు అంతర్గతమై ఉంటుంది.

మన కంటితో కనబడని మనస్సు ఈ కనపడుతున్న సృష్టిని అంటే కంటికి కనపడుతున్న వాటిని బట్టి మనం మన జీవితాన్ని నిర్దేశించుకుంటున్నాము.

విశ్వాసం అనేది మన కంటికి కనపడని వాటిని చూడగలగటం – ఈ లోకంలో ఉన్నది చూపించు నేను నమ్ముతాను అంటారు. నువ్వు చూడలేనివి చూడగలగటమును బట్టి మన జీవితం నడిపించబడుతుంది. మనం నమ్మిన వాటిని మనం ప్రేమిస్తాము. మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండనేరరు అని యేసుప్రభువు చెప్పారు. ఇందులో రెండు విషయాలు ఉన్నవి. ఒకటి దేవుడు – మనం కంటితో చూడలేము. రెండవది సిరి – దీనిని మనం చూస్తాము.

డబ్బు ఎందుకు పనికివస్తుంది? సౌఖ్యాన్ని ఇవ్వగలదు. ధైర్యాన్ని పుట్టించగలదు. హోదా ఇవ్వగలదు. కాని అది మన ప్రాణాన్ని కాపాడలేదు. జీవితాన్ని పొడిగించ లేదు. నెమ్మదిని మన హృదయములోను మన ఇంటిలోను, సమాజములోను స్థిరంగా నిలుపలేదు. డబ్బు ఈ నాటి అవసరాలకు తగినంత మనకున్నా ఇంకా కావాలని ఎందుకు కోరుకుంటారు. రేపటికి కూడా సరిపోయేటంత ఉంటే ఇంకా ఎందుకు తాపత్రయము. అంటే వచ్చే సంవత్సరానికి.... సరే వచ్చే సంవత్సరానికి సరిపోయినంత ఉందికదా! ఇంకా ఎందుకు అంటే నా సంతానము కొరకు అంటారు.

సిరి వద్దు – దేవుడు కావాలి. అంటే ఇప్పుడు చేతిలో ఏమీ డబ్బులు లేవే, బ్యాంక్‌లో కూడా లేవే అనుకుంటే ఆయన ఉన్నాడుగా! అవును నా అవసరాలు అన్నీ – అన్నీ అవసరాలు తీర్చేవాడు. నిజంగా అన్నీ అవసరాలు తీర్చుతాడా అనే ప్రశ్న? అది అవిశ్వాసం. అవిశ్వాసాన్ని విశ్వాసాన్ని మనమే పరీక్షించు కోవాలి. ఇంతకుముందు యేసును ఎరుగనివారు ఆయనను నమ్ముకుంటే బాహ్యాచారాలలో ఆయనను నమ్ముకున్నామని జనులకు చూపిస్తాము. అంటే బాప్తీస్మము తీసుకోవడం, బొట్టుపెట్టుకోకపోవడం, చర్చికి వెళ్ళడం మొదలైనవి.

యేసుప్రభువును విశ్వసించిన కుటుంబములో జన్మించి మీరు యేసును నమ్ముకున్నామని ఎలా చూపిస్తారు? యేసును వ్యక్తిగతముగా ఎరుగుట ద్వారా ఆయనతో ఎదుగుట ద్వారా మన జీవితంలో, కుటుంబంలో యేసు నెరవేర్చిన కార్యాల ద్వారా చివరిది మొదటిది మన వనరులను బట్టి, నిల్వలను బట్టి కాక దేవుని యందు విశ్వాసముతో దేవుని పేరిట ఇతరుల స్వభావమును బట్టి మనం సిరికి దాసులుగా లేము, దేవునికి మాత్రమే దాసులము (ప్రాక్టికల్) అని క్రియా రూపంలో చూపిస్తాము.

మన దగ్గర ఉన్న కొద్దిలో అంటే లేమిలో నుండి ఇతరులకు ఎందుకిస్తామంటే మనకు ఇచ్చేవాడు ఇస్తున్నవాడు సర్వ సమృద్ధి గల దేవుడు. ఆయన మనలను ఎన్నడు సిగ్గుపడ నియ్యడు. ప్రపంచములో రెండు రకములుగా మనుష్యులు జీవిస్తున్నారు. డబ్బు ఎలా సంపాదించాలి? అని ఒకటోరకం వారు. మన డబ్బు, మన శక్తి, మన ఆలోచన ఎవరికి సహాయ పడుతుంది? అని ఆలోచించేవారు రెండవరకము.

యేసుతండ్రియైన యోసేపు కష్టపడి పనిచేస్తేనే కాని జీవనము సాగనివాడు. ఓరోజు ఆకస్మికముగా అతని ఇంటికి ముగ్గురు ధనవంతులు రాజులవంటి వారు వచ్చి యేసుకు మ్రొక్కి కొంత బంగారం ఇచ్చి వెళ్ళారు. బంగారం ఎందుకు? ఆ రాత్రే వారి ప్రయాణం నిర్ధేశించబడింది. చాలా దూర ప్రయాణం. ఐగుప్తు ప్రయాణం యోసేపు నిర్ణయించుకోలేదు. దేవుడు నిర్ణయించి ముందుగా వారి ఖర్చులకు డబ్బు పంపించాడు. ఈ లోకంలోకి మనం రావాలని కోరుకొని మనం జన్మించలేదు. దేవుని వలన ఈ లోకంలోనికి మనం పంపబడ్డాము. తిరిగి మన్నై పోయేటంత వరకు మన జీవితం దేవుని ప్రణాళికలో ఉన్నది. ఆయన కోసం ఎదురుచూస్తూ – ఇతరులకు ఆయన పేరుమీద ఇస్తూ జీవించే జీవితం కన్నా నెమ్మదైన జీవితం ఎక్కడ చూడము. ఇతరులకు ఇచ్చే కొలది హృదయం విశాల పరచబడుతుంది. ఆ విశాలత దేవుని వద్దకు ఆలంబన మవుతుంది. ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగుతుంది.

# విలియం కేరి - మహనీయ జీవితం



రచన - ఆంద్రూస్ దావల

క్రైస్తవులనేవారు ఏ రకం వారైనా సరే ప్రతి క్రైస్తవుని ఇంట బైబిలనే జ్ఞానదీపం తప్పనిసరిగా ఉండాలని కేరి పట్టుబట్టేవాడు. అది విశ్వాసికి జ్ఞాన ద్రవ్యంగాను, జ్ఞాన దర్శకంగాను, ఆత్మకు ఆహారంగానూ ఉంటుందని కేరి ప్రగాఢ నమ్మకం. ఆహారం అందని శరీరం క్షయమవునట్లు బైబిలు జ్ఞానహీనులకు ఆత్మ క్షయమవుతుందని కేరి ఎలుగెత్తి అరిచేవాడు. బైబిలుతో మానవునికున్న అవసరత అటువంటిది. కేరి వాంగ్మయ స్ఫూర్తితోనే బ్రిటీష్ విదేశీ బైబిలు సొసైటి స్థాపించబడింది.

భారతీయ సువార్తికులు దేశమంతటా తిరిగి బైబిలును అమ్ముతూ, ప్రచారం చేస్తూ, ప్రసంగాలు చేస్తుండగా అనువాదానికి ఎన్నో చోట్ల దిద్దుకాలు, మార్పులూ, చేర్పులూ, కూర్పులు జరిగాయి. ఒకమాటు సువార్తికులు ఢాకా దగ్గర గ్రామంలో ప్రవేశించారు. సాధారణంగా విగ్రహారాధికులైన ఆ గ్రామ ప్రజలు ప్రార్థన చేస్తుండగా వీరు చూశారు. “మీరు యేసుక్రీస్తును గురించి ఎలా తెలుసుకున్నారు? ఎవరు నడిపించారు'' అని ప్రశ్నించినపుడు “అయ్యా! యేసుక్రీస్తును గురించి ఎవరూ చెప్పలేదు. ఇంతవరకు ఒక్క మిషనెరి కూడా మా గ్రామానికి రాలేదు. కొన్నిమాసాల క్రితం మా ఊరివారికి మార్గమధ్యలో ఒక పెట్టె దొరికింది. అందులో ఉండే బైబిలు ఆసక్తిగా ఒకరు చదువుతుంటే మేమంతా విన్నాము. దేవుడున్నాడని, ఆయనే యేసుక్రీస్తని తెలుసుకున్నాము. విగ్రహారాధన అపరాధమని, మన కొరకు సిలువమ్రానుపై రక్తం చిందించిన ఆ యేసయ్య త్యాగధనుడని, ప్రేమామయుడని తెలుసుకొని ఊరంతా మారిపోయామని, క్రైస్తవుల మయ్యామని వివరించారు. దేవుడెంత గొప్పవాడు! తర్జుమా చేయబడిన బైబిలు, అంతటి ఘనకార్యాలు చేసింది.

1818వ సం॥ ఫిబ్రవరి నెలలో విలియం కేరి, మార్ష్‌మన్ సహకారంతో మాసపత్రిక నొకదానిని ప్రారంభించాడు. రెండు నెలల తరువాత వారపత్రికగా మార్చారు. అదే భారతీయ భాషల్లో వెలువడ్డ మొదటి పత్రిక. సెరంపూర్ ప్రెస్ నుండి వెలువడుతున్న ఆ పత్రిక గవర్నరు జనరల్ లార్డ్ హేస్టింగ్స్ ప్రశంసలు అందుకుంది. ప్రజలు కూడా ఆ పత్రిక చదివి, ఎంతగానో మేలు పొందారు. అదే సంవత్సరంలో “ఇండియన్ ఫ్రెండ్” అనే ఇంగ్లీషు పత్రిక ప్రారంభించారు. భక్తి, మతము, సమాజమూ, ఆచార వ్యవహారాలపై వ్రాయబడిన వ్యాసాలతో నడిచిన ఆ పత్రికల మూలంగా బెంగాల్ రాష్ట్రం, దేశంలోనే చైతన్యవంతమై, సాంస్కృతికంగా అగ్రగామిగా నిలిచింది.

ఇటువంటి పత్రికలూ, గ్రంథాలు అచ్చువేయ డానికి ప్రత్యేకమైన ప్రింటింగ్ ప్రెస్ కావాలి. టైపులు కావాలి. నిపుణులైన పనివారు కావాలి. అందరూ కలిసి ఒక జట్టుగా తయారై పనిచేస్తేగాని ఫలితాలు సాధించలేరు. ఒక చెక్క మిషన్‌తో మొదటి కొత్తనిబంధన గ్రంథం అచ్చయింది. ఆ చెక్క మిషన్ నడపడం ఒక్క విలియం వార్డ్‌కు మాత్రమే చేతనయేది. అతడు 1823లో చనిపోయేంతవరకు, అందుకే అసలు పుట్టాడనేంతగా కృషి సల్పి నిర్విరామంగా విలియం కేరి ముద్రణ విషయాలలో సహాయంగా ఉన్నాడు. అచ్చుపని పెరిగింది. కంపోజ్ చేసేవారు కావలసి వచ్చింది. ఎంతగానో నిపుణుల కోసం నిరీక్షిస్తుండగా ఒకనాడు “పంచనానా” అనే కంసాలి– కేరి ముందు ప్రత్యక్షమయ్యాడు. అతడు సర్ చార్లెస్ విల్కిన్స్ అనే ఇంగ్లీషు వానియొద్ద అక్షరాలు పొందికగా తయారుచేసే పద్ధతులు, మెళకువలు నేర్చుకున్నవాడు. అప్పుడైతే పనికోసం కేరి దగ్గర తనంతట తానుగా వచ్చాడు. ఇదొక అద్భుతమే!

పంచనానా కేవలం ముద్రణ అక్షరాలు తయారు చేయడంలో నిపుణుడేకాదు - ఇతరులకు అవి తయారు చేయడంలో శిక్షణ ఇచ్చే విషయంలో కూడా నేర్పరితన ముంది. తాను ఉపాధ్యాయుడై ఎందరో కార్మికులకు అక్షరాలు తయారుచేయడం నేర్పించి, నిపుణులుగా తయారుచేశాడు. 1806 సంవత్సరానికి సెరంపూర్ టైప్ కాస్టింగ్ సెంటరుకు సాటికాగల కర్మాగారం దేశంలోనే లేదనిపించారు. బైబిలు అచ్చువేయాలంటే మంచి ప్రెస్ ఉన్నంత మాత్రాన సరిపోదు. మంచి పేపరు కూడా కావాలి. ప్రారంభంలో పాట్నా పేపరు ఉపయోగించారు. అది

గరుకుగా చిల్లులతో ఉండేది. చెదలుకు కూడా అది ప్రీతికరమైన ఆహారం. ఆనాటికంత కన్నా గత్యంతరం లేదు. ఇప్పుడు తమకు తాముగా పేపరు తయారుచేసుకోవలసిన అగత్యత ఏర్పడింది. పేపరు తయారీకి మెషీన్ కావాలి. విదేశాలకు రాశాడు కేరి. పని దేవునిది కనుక లేమికి, ఆలస్యానికి ఆస్కారం లేదు. లాంక్షయిర్‌లోని బోల్డన్ నుండి వచ్చిన మెషీన్‌తో 1820 నుండి పని ప్రారంభమైంది. విదేశాల నుండి భారతదేశానికి దిగుమతైన మొట్టమొదటి మెషీన్ ఇదే. క్వాలిటీలో సెరంపూర్ పేపరు మిల్లుకు మంచి పేరొచ్చింది.

కేరితోపాటు, నిపుణులు, కార్మికులు ఉల్లాసంగా పనిచేసుకుంటూ పోతున్న శుభదినాల్లో ప్రకృతి ఒక అపశృతి పలికింది. ఆ అపశృతి – ప్రింటింగ్ ప్రెస్ అగ్ని ప్రమాదానికి లోనయింది. విలియం కేరి పనులమీద కలకత్తా వెళ్ళాడు. చిన్నముక్కయినా బయటకు తేవడానికి వీలుకాలేదు. పేపర్లు, పుస్తకాలు, వ్రాత ప్రతులు, ప్రింటింగ్ పరికరాలు సమస్తం అగ్నికి ఆహుతయ్యాయి. సంవత్సరాల తరబడి కూడబెట్టిన ఆస్తంతా నిముషాల్లో కాలిబూడిదయింది. కేరి, ఆవేదనకు అంతులేదు. అయినా ఆయన కృంగిపోలేదు. గుండె ఆగిపోలేదు. నిరాశకు లోనుకాలేదు. కళ్ళెత్తి ప్రభువు వైపు దీనంగా చూశాడు. కన్నీరు ఆయనవేపు మలిపాడు. కన్నీరు వృధా కాలేదు. యేసయ్య నిర్లక్ష్యంగా ఊరుకోలేదు.

నడిపించేవాడు క్రీస్తే. కేరి కేవలం ఆయన అడుపాజ్ఞలలో నడిచేవాడు. మునుపటివలె ఆధునికమైన ప్రింటింగ్ మెషీన్లు, పరికరాలు, ఇంగ్లాండ్ నుండి యుద్ధ ప్రాతిపదిక మీద చేరాయి. అగ్ని ప్రమాదం గురించి విన్న ఇంగ్లాండ్ విశ్వాసులు విరాళాలు గుప్పించారు. ఒక స్థాయిలో "ఇకచాలు" అనవలసి వచ్చింది. ముగ్గురూ కలసి అందమైన మెషీన్లను మరీ అందంగా అమర్చుకుని, ఆ కొరత తీర్చుకున్నారు. ఇదొక అద్భుతం. ఆయన సర్వశక్తి మంతుడేకాదు. ఆశ్చర్యకరుడు!

బైబిలును మరలా మరలా సరిదిద్ది మేలు ప్రతిని అచ్చువేయడంలో నిమగ్నుడయ్యాడు కేరి. ఇంగ్లాండ్ వచ్చి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోమని ఉత్తరాలొచ్చాయి. ఆండ్రూపుల్లర్ మరణించాడు. బాప్టిస్ట్ మిషనెరీ సొసైటి వ్యవస్థాపకులలో మిగిలింది కేరి ఒక్కడే. ఆయన మరికొన్ని కాలాలు బ్రతకాలని సొసైటివారి ఆశ. విశ్రాంతి అనేది కేరికి గిట్టని విషయం. "సజీవుడుగా ఉన్నంత కాలం భారతదేశంలో నిర్విరామంగా పనిచేస్తూనే ఉంటాను. నాకు విశ్రాంతి స్థలం పరదైసే" అంటూ జవాబిచ్చేవారు.

**సంఘసంస్కర్తగా కేరి :** "మంచి చెడ్డల మహత్తర కలయిక ఈ మానవ జీవితం. చెడ్డకు స్పందించినంతగా మానవుడు మంచికి స్పందించడు. దేవుడు మంచివాడు. మానవుడ్ని ప్రేమిస్తున్నాడని, ఆ రక్షకునికి దగ్గరవాలి. దగ్గరవాలంటే ఆయనను పరిపూర్ణంగా విశ్వసించాలి" అని చెవి దగ్గర గూడుకట్టుకొని చెప్పడమే కేరి ఉద్యమం. సాటి మానవుణ్ణి స్వార్ధరహితంగా ప్రేమించకుంటే, తనలా అతడూ రక్షింపబడాలని తపించకుంటే కేరి చేస్తున్న కృషికి అర్ధమేలేదు. సృష్టిలో పొడచూపే ప్రతి చిన్న అపశృతికి నిలువెల్లా స్పందించే తత్వం కేరిది.

ఒకనాడు ఒక కుష్టురోగిని మంచంలో విసిరేసి తగులబెట్టడం కేరి కంటబడింది. ఆ కుష్టురోగి నిస్సహాయంగా గగ్గోలు పెడుతుంటే కేరి కన్నీరు మున్నీరయ్యాడు. ఆ దుష్కృత్యాన్ని ఆపడం ఆయనతరం కాలేదు. చేసినవారు హైందవులు. అటువంటి క్రూరచర్యకు ఆధారాలు, సమర్ధనీయాలు హిందూ ధర్మశాస్త్రాలలో ఉన్నాయేమో పరిశీలించి చూశాడు. లేవు. ఆ హింసాత్మక చర్యను గురించి గవర్నర్ జనరల్ దృష్టికి తీసుకువెళ్ళాడు. సజీవంగా కుష్టురోగులను అగ్నికి ఆహుతి చేయడం, దేవదూతలకు బలిగా పాలుగారే పసిపాపల్ని గంగానదిలో విసిరివేయడం, వృద్ధులను నీటముంచి చావగొట్టడం, రథం లాగుతూ, మూఢనమ్మకంతో ఆత్మాహుతిగా చక్రాల క్రింద నలిగి, చితికిపోవడం, నికృష్ట ఆచారాలుగా వాటిని ప్రభుత్వ శాసనం ద్వారానే నిషేధించాలని, అహర్నిశలు కృషిచేశాడు. కలకత్తాలో ఒక కుష్టు నివారణ కేంద్రాన్ని పురప్రముఖుల సహకారంతో ప్రారంభించాడు. జైలుశిక్షపడిన బాల, బాలికలకు సత్‌ప్రవర్తన నేర్పే పాఠశాలల నేర్పాటుచేశాడు. అవే ఈనాడు జోవెనైల్ డెలిక్టెన్సీ స్కూళ్ళు.

# సువార్తికుడిగా జాన్ డేవిడ్

అరుణ్‌కుమార్ కె. మహంతి, డైరెక్టర్, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్

**సువార్తికుల సాక్ష్యములు :**

**టి. సామ్యూల్ :**

తల్లిబోయిన సామ్యూల్ అను నేను పోతురెడ్డిపల్లి గ్రామములో హిందూ కుటుంబంలో (తెలగ ఉప్పర) జన్మించాను. మా తల్లిదండ్రులు శ్రీరాములు, మద్దిరావమ్మ విగ్రహారాధికులు. మా ఇంటి దేవతలు అంకమ్మ, గంగానమ్మ, తిరుపతమ్మ, వెంకటేశ్వరస్వామి, పోలేరమ్మ. మేము ఏ జంతువులనైనను 2సం॥లు పెంచి దేవతలకు బలిగా ఇచ్చేవారము. అంతేకాదు అందరిని పిలిచి బలియిచ్చిన దానిని పంచిపెట్టేవారము. ఆ సమయంలో నేను బాలుడిగా ఉన్నప్పుడు మాకు 3 ఎకరాలు పొగతోట ఉండేది. ఆ పొగ తోటలోకి ప్రతిరోజు రాత్రి భోజనం తీసుకువెళుతూ ఉండేవాడిని. అయితే పొలిమేర దాటి పొలంలోకి వెళ్ళాలి. ఆ పొలిమేరలో ఎవరో "కాళికా"శక్తిని పెట్టి బాగు చేసుకొని వెళ్ళారు. అది నేను దాటి వెళ్ళడంతో అది నన్ను ఒక ఫర్లాంగు దూరంగా దుమ్ములో నెట్టుకుంటూ క్రింద పడేసింది. ఆ సమయంలో నన్ను హాస్పిటల్‌కు తరలించారు. కాని డాక్టర్లు ఎవ్వరివల్లా కాలేదు. ఎక్కడికి వెళ్ళినా ప్రయోజనం లేదు. మా దేవతల్ని కొలుస్తున్న వారిని అడిగితే పెంట త్రొక్కాడు అది కడుక్కుంటే మేము బాగుచేస్తాము అని దేవతలు చెబుతున్నాయి అని చెప్పారు. పందులు బలిగా ఇచ్చాము. అయినా ప్రయోజనం లేదు. డాక్టర్ల వల్లగాని, దేవతల వల్లగాని ఏ మాత్రం ప్రయోజనం లేకుండాపోయింది. అయితే ఒకరోజు తెల్లవారుజామున "గంటా సాయిబు" మా ఇంటి ముందుకు వచ్చి 'ఏ కాళికా తప్పుకో' అని అంటున్నాడు. అప్పుడు మా అమ్మ నాన్న ఏమిటయ్యా అడుగుతున్నావు? అని అడిగితే ఆయన – మీ పిల్లవాడిని కాళికా శక్తి పట్టి ఉంది అన్నాడు. అది ఎట్లా పోతుంది అంటే నేను బాగు చేస్తా అన్నాడు. ఇల్లంతా ముగ్గులు వేసి 5 తట్టలతో మనిషి బొమ్మ వేసి ఆ బొమ్మ మీద మనిషి ఎముకల్ని పెట్టాడు. బాగు చేశాను అని చెప్పాడు. అయినా మాత్రం ప్రయోజనం లేదు. ఎంతోమంది భూతవైద్యులు, డాక్టర్ల దగ్గరకు వెళ్ళినా ప్రయోజనం లేదు. అప్పుడు కలపాముల నుండి మా బంధువులు వచ్చి ప్రార్థనకు పంపించమని అంటే – ఆ మాలా మాదిగ దేవుళ్ళకి మేము రాము అన్నారు. మేము అలానే బాధపడుతూ 6 నెలలు గడిచిపోయింది. అయితే మళ్ళీ కనకదుర్గ దగ్గరకు వెళితే ప్రేగునొప్పి అని చెప్పింది. అయితే మరలా ఎక్కువైతే బాధ కలిగి హాస్పిటల్ పాలయ్యాను. ఆ సమయంలో నా కళ్ళు తిరిగిపోయి మనసు సరిగా పనిచేసేది కాదు. ప్రార్థన వారు మళ్ళీ వచ్చి దేవుని దగ్గరకు వస్తే దేవుడు నిన్ను బాగుచేస్తాడు అని చెప్పినారు. అయినా వినకుండా హాస్పిటల్‌లోనే ఉన్నాము. డాక్టర్ ఇతడు బ్రతకడు తీసుకొని వెళ్ళమన్నారు. అప్పుడు ఆ సమయంలో తిరిగి మా ఇంటికి తీసుకువచ్చారు. ఒక దైవజనుడు నా దగ్గరకు వచ్చి, సువార్తను ప్రకటించి నీ పాపములు ఒప్పుకున్నట్లయితే యేసుక్రీస్తు ప్రభువు నిన్ను రక్షించి స్వస్థపరుస్తాడు అని చెప్పాడు. వాక్యము విపులముగా బోధించిన తరువాత జన్మపాపము కర్మపాపము నాలో ఉన్నదని గ్రహించాను. వెంటనే నా పాపములు ఒప్పుకొని యేసుక్రీస్తు ప్రభువును నా సొంత రక్షకునిగా అంగీకరించి రక్షణ అనుభవము కలిగియున్నాను. తరువాత యేసు తన గాయపడిన హస్తము చేత నన్ను ముట్టి సాతాను బంధకాల నుండి విడిపించి స్వస్థతనిచ్చాడు.

నేను రక్షణ పొందిన తరువాత 7సం॥లు విశ్వాసిగా ఉన్నాను. ఎక్కడ మీటింగ్స్ జరిగినా అక్కడకు వెళ్ళి సాక్ష్యం చెబుతూ ఉండేవాడిని. ఒక మీటింగ్‌లో దేవుడు నన్ను "యెషయా 60:1-4" ద్వారా సేవకు పిలుచుకున్నాడు. అప్పటినుండి నేను 2 సం॥లుగా సొంతగా సేవ చేస్తున్నాను. విస్సన్నపేటలో జరిగిన సువార్త కూడికలకు నేను హాజరైనపుడు అక్కడ సువార్తికులు ఎస్. జాన్‌డేవిడ్

అయ్యగారు నన్ను కలిసి వారి యొక్క సహవాసములోనికి రమ్మని పిలిచారు. నేను ప్రార్థించి కనిపెట్టి ఎ.ఎం.జి. సువార్త సేవా పరిచర్యలో కొనసాగుచున్నాను. మా సంఘ సభ్యులు 200మంది ఉన్నారు. వారిలో బాప్తీస్మం తీసుకున్నవారు 120 మంది. ఈవిధంగా దేవుని సేవలో ముందుకు కొనసాగుతున్నాను. మా కొరకు ప్రార్థించండి.

ఇట్లు
టి. సామ్యూల్,
పోతురెడ్డిపల్లి,
కృష్ణాజిల్లా

**ఎస్. అబ్రాహాము :**

నాపేరు శ్రీరామ అబ్రాహాము. మా తల్లిదండ్రులు ఎల్. పెదవెంకటయ్య, పెదవెంకటమ్మ. నేను బొగ్గులగొంది యానాదకాలని, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లాలో సేవ చేయుచున్నాను. నాకు 60 సంవత్సరాలు. మాది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. నేను ఎరుకుల కులమునకు చెందినవాడను, నా పూర్వపు పేరు యస్.వి.రామస్వామి. నేను హిందూ మతమునకు చెందినవాడను. సోదె చెప్పుట, త్రాగుడు, ఒకరికొకరు తగాదాలు పెట్టుకొని కొట్టుకోవడము, నేర పరిశీలన కొరకు నూనె కాగబెట్టి కాగే నూనెలో చేతులు ముంచడము, ఇలాంటి మూర్ఖపు పనులు గ్రామములో జరుగకూడదని ఊరి ప్రక్కన గుడిసెలు వేసుకొని జీవించే వారము. మా కులమువారు గ్రామములో ఉండుట గ్రామస్తులు ఎవరు ఒప్పుకోరు. ఇలాంటి స్థితిలో ఉన్నాము.

మా గ్రామములో సువార్త ప్రకటించుచుండగా నేను వారితో ఎన్నో అడ్డు ప్రశ్నలు వేసినవాడను. నా ఇంటికి కొంతమంది విశ్వాసులు, దేవుని సేవకులు వచ్చి సువార్త ప్రకటించారు. "మా దేవతలు చాలామంది ఉన్నారు. వారితో మీ దేవుడు సమానం కాలేదు" అని చెప్పి, వారిని వెళ్ళ గొట్టాను. నా స్వంత గ్రామమైన ఆవులవారిపల్లె సమీపము నందు నల్లగండ్ల గ్రామము నందు దైవజనులు సువార్త ప్రకటించుచుండగా అచ్చటకు నేను వెళ్ళినాను. యేసునందు విశ్వాసముంచి 2-10-1962 తారీఖున ప్రభువైన యేసుక్రీస్తును నమ్ముకున్నాను. కీర్తన 32:5 ప్రకారము దేవుని సన్నిధిలో నా పాపములను ఒప్పుకుని రక్షణ భాగ్యాన్ని సంపాదించుకున్నాను. ఆ తరువాత బాప్తీస్మము పొందాను. ఆ తరువాత దేవునిసేవకు వాక్యము ద్వారా పిలువబడితిని. కనిగిరి పట్టణంలోని బొగ్గులగొంది, యానాదికాలనీలో సువార్త చేయుచున్నాను. సుమారు 50 మంది కూడుకొను చున్నారు. ఇంకా బాప్తీస్మాలకు సిద్ధపాటులేదు. నూతనంగా ఏర్పాటుచేసిన సంఘము మరియు బాప్తీస్మముల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి. సుమారు 15 సంవత్సరాల నుండి క్రిస్టియన్ అసెంబ్లీలో సేవచేయుచున్నాను. అగ్రకులముల మధ్య నిమ్నజాతుల మధ్య సేవచేయుచున్నాను.

**నా సేవాజీవితంలో చేదు అనుభవము :** నా సువార్త పరిచర్యలో ఎదురైన చేదు అనుభవాన్ని చెప్పకపోతే నా సాక్ష్యం సంపూర్ణంగా ఉండదు. ఒకరోజు నేను కరపత్రాలు పంచుతుండగా ఒకతను తన స్నేహితులతో కలసి వచ్చి నాతో వాదించడం మొదలుపెట్టాడు. వారు పూజించే దేవుళ్ళకన్నా క్రీస్తు ఏరకంగా గొప్పవాడో నిరూపించమని నన్ను సవాల్ చేశాడు. వారి కోపాలన్ని గమనించినపుడు వారు నన్ను కొట్టడానికే నిశ్చయించుకున్నారని అనుకున్నాను. సువార్తకొరకు తమ ప్రాణాలిచ్చిన సువార్తీకులెందరో నాకు గుర్తుకు వచ్చారు. నేను బైబిల్ నుంచి కొన్ని వచనాలను వారికి చదివి వినిపించి, వారు వారి దేవుళ్ళకు చేసే పూజలు వ్యర్థమని చెప్పాను. నేను వారికి ఈ సంగతులు చెబుతుండగా, నన్ను చెట్టుకు కట్టెయ్యడానికి వారు తెచ్చిన తాడును పారవేసిరి. వారు తమతో పాటు తీసుకువచ్చిన కొడవళ్ళు క్రిందపడేశారు. వారు నన్ను చాలా గౌరవించి, నాకు మంచి భోజనం పెట్టి మా ఇంటికి పంపించారు. తరువాత కొన్నిరోజులకు వారిలో కొందరు నా వద్దకువచ్చి క్రీస్తుయొక్క కృపారక్షణను పొందారు. ఇంత చేదైన అనుభవాన్ని, సువార్త ఇచ్చిన మధురమైన ఫలాన్ని నేను ఎన్నడూ మర్చిపోలేదు.

# సాక్ష్యము

**శ్రీమతి శిఖాకొల్లి పార్వతి చంద్రశేఖర్ - చీరాల**

**శ్రమల యందును అతిశయపడుదుము (రోమా 5:3)**

మా తండ్రిగారు చందలూరి రామారావుగారు. అన్నపూర్ణమ్మ మా తల్లిగారు. ఇద్దరు సంతానము. నా సహోదరుడు నేను. నా పేరు పార్వతి. మేము వినుకొండలో జీవించేవారము. నా చిన్నతనములో మా తల్లిగారు చాలా అస్వస్థకు గురియై దాదాపు 15 సంవత్సరములు మంచములో ఉండినది. మా తండ్రిగారికి మేనరికం ఉండినను మా అమ్మను వివాహము చేసుకొనినందున మా నాన్నగారి బంధువులు మా అమ్మకు చేతబడి చేయించారని అందరు అనుకొనేవారు. నేను మా ఇంటిలో విగ్రహాలముందు కూర్చుని మా అమ్మ ఆరోగ్యం కొరకు మా అమ్మని బాగుచెయ్యమని ఏడ్చేదానను. మేము వైశ్యులము. అనేక విగ్రహాలకు పూజచేసేదానను. అటువంటి పరిస్థితులలో మా బంధువు ఒకాయన మా అమ్మగారికి యేసుప్రభువును గురించి చెప్పి రోమన్ క్యాథలిక్ మందిరానికి నడిపించారు. మా అమ్మగారిని మందిరానికి తీసుకెళ్ళాలంటే ఒంటెద్దు బండి కట్టించి అమ్మని పడుకోబెట్టి తీసుకొని వెళ్ళేవారు. మందిరంలోని గురువులు మా అమ్మను తొమ్మిది వారాలు అలా మందిరానికి తీసుకొని రమ్మన్నారు. తొమ్మిదవ వారంలో దేవుడు వారికి బయలుపరచిన రీతిలో హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఆమె నడువలేదు. అయితే హాస్పిటల్‌లో చేర్చిన తర్వాత - పదిహేను రోజులకే ప్రభువు మహా కృపవలన అమ్మ లేచి నడవడం ప్రారంభించింది. ఒకరోజు నేను యేసయ్య మందిరములోనికి ఒంటరిగా వెళ్ళాను. మొదటిసారి అక్కడే దేవుని సన్నిధిని అనుభవించాను. అప్పటినుండి ప్రభువు అంటే ఎవరో తెలుసుకొని ఆయన యందు విశ్వాసముంచి ప్రార్థన చేసుకొనేదానను.

నా 17వ యేట నా వివాహము గురించి ప్రస్తావన వచ్చినపుడు నన్ను చూడవచ్చే వారికి మా ఇంటి చుట్టు ప్రక్కల ఉండేవారు - మేము యేసయ్యను నమ్ముకొన్నామని చెబుతుండేవారు. అందువలన నాకు వచ్చిన సంబంధాలు అన్ని ఫలించలేదు. మా అమ్మగారికి - ప్రభువును నమ్మిన వారికి నన్నిచ్చి పెండ్లి చేయాలని ఆశ. మా నాన్నగారు తీవ్రమైన వ్యతిరేకత చూపించినపుడు ఇంతగొప్ప జబ్బును బాగు చేసిన ప్రభువే నా వివాహం నిర్ణయిస్తాడని మా అమ్మ చెప్పేది. శిఖాకొల్లి చంద్రశేఖర్‌గారు చీరాల వాస్తవ్యులు. ఆయన వస్త్రముల అంగడిలో పనిచేస్తుంటారు. మేము యేసుప్రభువును నమ్ముకున్నామని ఆయనకు తెలియదు. 1978 జూన్ 18న మాకు వివాహము జరిగినది. నా భర్తగారు వివాహమైన నాటినుండి నన్ను ప్రభువుకు దూరం చెయ్యాలని ఎంతగానో ప్రయత్నించారు. ఆయన చాలా కోపం గలవాడు. నన్ను బైబిలు చదువనిచ్చేవాడుకాదు. ప్రార్థన చేసుకోనిచ్చేవాడుకాదు. బైబిలు కనిపిస్తే కాల్చివేస్తాను అనేవాడు. బైబిలును రహస్యంగా దాచిపెట్టుకొని చదివేదానను. దేవునిబిడ్డలు మా ఇంటికి వస్తే రానిచ్చేవాడుకాదు. బైబిలు కనబడితే తగులబెడతాననేవాడు.

నాకు ఇద్దరు పిల్లలు కలిగారు. ఒక బాబు, ఒకపాప. పిల్లలనిద్దరిని బలవంతముగా విగ్రముల వద్ద కూర్చుండ బెట్టేవాడు. నన్ను కూడా విగ్రహారాధన చెయ్యమని బలవంత పెట్టేవాడు. నేను మాత్రం అందుకు ఎన్నడు సమ్మతించలేదు. నేను ఆదివారము కూరగాయలు కొనడానికి బజారు వెళ్ళి అక్కడ సమీపంలో ఉన్న ఓ చర్చికి వెళ్ళి పదినిమిషాలు కూర్చుని మరలా ఇంటికి వెంటనే వచ్చేదాన్ని. నా వివాహం అయిన తర్వాత 19 సంవత్సరాలు రహస్యంగా చర్చికి వెళుతూ ఎక్కువసేపు చర్చిలో కూర్చుండలేక పోయానని బాధపడే దానను. ఎప్పటికైనా నా భర్తను దేవుడు మారుస్తాడని ఆయన కోసం ప్రార్థించేదానను.

నాకు మొదటి కాన్పు సమయములో సాతానుడు నాకు కనబడి పిల్లవానిని తీసుకొని పోవడం చూచాను. ఆ సంగతి మా అమ్మకి చెబితే - దేవుడు అలా జరగనివ్వడు అని అన్నది. అయితే హాస్పిటల్‌లో బాబుకు వెయ్యవలసిన సూదిమందుకు పొరపాటున మరొక సూదిని నర్సు మార్చివేసింది. అప్పుడు బాబుకు చాలా అపాయము కలిగినది. అయినా ప్రభువు కాపాడాడు. మా అమ్మ బహుగా ప్రార్థించినది. ప్రభువు ఆమె మొరాలకించాడు.

ఇలా కొంతకాలము జరిగిన తర్వాత పిల్లలు కూడా పెద్దవారైనపుడు వారు ప్రభువునందు విశ్వాసముంచి ప్రార్థించే వారు. వారిని, నన్ను కూడ నా భర్త తన మొండివైఖరితో

అప్పుడప్పుడు విగ్రహాల దగ్గర కూర్చోబెట్టేవారు. అయినా వారు యేసయ్య మీదనే విశ్వాసముంచేవారు. నాకు మనస్సులో నెమ్మది లేని జీవితం అయింది. నెమ్మదిలేని జీవితము ఎందుకు ప్రభువా నన్ను తీసుకొని వెళ్ళు అని ప్రార్థించేదానను. 1998 జూన్ నెలలో14వ తారీఖున అపాయకరమైన స్థితిలో నా కుమార్తెను ఆస్పత్రిలో చేర్చాము. అప్పుడు ఒక దేవుని సేవకురాలైన సహోదరి వచ్చి పాప ప్రక్కన కూర్చుని నీ పాపాలన్ని ప్రభువు దగ్గర ఒప్పుకో అమ్మా అని చెప్పింది. పాప దేవుని ప్రార్థిస్తూ దేవుని దగ్గరకు వెళ్ళిపోయింది.

ఈ సంఘటనతో నా భర్త మానసికముగా కృంగిపోయాడు. మనశ్శాంతి లేక ఎంతో బాధపడేవాడు. ఈ సంఘటనతో అయిదు నెలలు ప్రార్థన చేసుకోలేక పోయాను. ఒక్కదినం కూడా వాక్యము సరిగా చదవలేక పోయేదానిని. ఒక దినాన బైబిలు తీసుకొని చదవడానికి తెరిచాను. యెహెజ్కేలు గ్రంథము 36వ అధ్యాయము 6వ వచనము నుండి 15వ వచనము వరకు చదివాను. ...మీరు అన్యజనుల వలన అవమానము నొందితిరి గనుక రోషముతోను కోపముతోను నేను మాట ఇచ్చియున్నాను అని ప్రారంభించి... 15 చివరిలో నిన్ను గూర్చి అన్యజనులు చేయు అపహాస్యము నీకు వినపడకుండ చేసెదను. జనుల వలన కలుగు అవమానము నీవిక భరింపవు అని చదివాను. అలా చదువుకొనుచుండగా 11వ వచనము – మునుపటి కంటె అధికమేలు మీకు కలుగచేసెదను అప్పుడు నేను యెహోవానై యున్నానని మీరు తెలుసుకొందురు అనినమాట నా హృదయాన్ని తాకింది. దేవుడే నాతో ఈ వాక్యం ద్వారా మాట్లాడినాడని భావించి ఆమాట యందు విశ్వాసముంచినాను. ప్రభువు ఇలా మాట్లాడిన కొద్దిరోజులకే నేను టేపు రికార్డులో దేవునిపాటలు పెట్టినపుడు నా భర్తకూడా వింటుండేవారు. ప్రభువు అంటే ఇష్టంలేని ఆయన ఆ పాటలను వినడం మొదలుపెట్టాడు. కొన్నిరోజులకు ఆయనే ఆ పాటుల పెట్టుకొని వినడం ప్రారంభించాడు.

మా పాప చనిపోయిన తర్వాత నేను మరికొందరు సహోదరీలు ప్రార్థిస్తున్నప్పుడు ఆయన అభ్యంతరము చేయలేదు. పాపచనిపోయిన తర్వాత అయిదు నెలలకు నవంబరు 13న ఆయన మొదటిసారి బైబిలు చదివారు. అప్పుడే నేను ఇంటిలో నుండి కొన్ని విగ్రహాలను తీసివేశారు. ఆ తర్వాత ఆయన మారుమనస్సు పొందారు. నా భర్త ప్రభువును నమ్మిన కొన్ని రోజులకే నేను 29 నవంబరు 98న బాప్తీస్మము తీసుకున్నాను. 14వ తారీఖున నా భర్తతో కలిసి మొదటిసారి బైబిలు చదివి ప్రార్థించుకున్నాను. ఆ దినమున మరికొన్ని విగ్రహాలను ఇంట్లోంచి తీసివేశారు. 15 నవంబరున నా భర్త మొదటిసారి ఓ సహోదరితో కలిసి ప్రార్థనా మందిరానికి వెళ్ళాను. అక్కడ దేవుని వాక్యము ఆయన హృదయాన్ని కదిలించింది. ఎదో క్రొత్త అనుభూతితో ఆయన ఇంటికి వచ్చారు. తర్వాత ఆయన ప్రభువు వద్ద ఆయన పాపములు ఒప్పుకున్నారు.

ఆయన గత 25 సంవత్సరాలుగా సిగిరెట్టు త్రాగుచుండేవారు. ఆ బలహీనత ఆయనను వదలలేదు. ప్రభువు అత్యంత కృపవలన 1.1.99 నుండి దాని నుండి ప్రభువు శాశ్వతంగా ప్రభువు దూరంచేశారు. 16మే 99న నా భార్త బాప్తీస్మము తీసుకున్నారు. ఆయన ప్రభువు సన్నిధిలో ఎంతో సంతోషించారు. ఎంతో ఆనందంగా ఉండేవారు. ఇలా ఉంటున్న సమయములో కొన్ని శోధనలు మా కుటుంబములో వచ్చినవి. నాకు బ్రెస్టుక్యాన్సరు వచ్చింది. 2000 సంవత్సరము అక్టోబరు నెలలో డాక్టరు పరీక్షించి కేన్సరుగా నిర్ధారించి వైద్యము నిమిత్తము మద్రాసు అడయారులోని కాన్సరు ఆస్పత్రికి వెళ్ళాము. అక్కడ నాలుగునెలలు కరెంటు పెట్టి 2001 మార్చిలో ఆపరేషన్ చేసి రొమ్మును తొలగించాలని పరీక్ష నిమిత్తం 12 ముక్కలను ల్యాబ్‌కు పంపగా మిగలిన గడ్డలో ఒక్క కాన్సర్ కణం కూడా లేదని రిపోర్టు వచ్చింది. కరెంటు పెట్టి ట్రీట్‌మెంట్ ఇస్తూ ఉండడం వల్ల చివరికి గడ్డ కరిగిపోయింది. అంగుళంకు చేరినపుడు ఆపరేషన్ చేసి రొమ్మును పూర్తిగా తొలగించారు. మేము ప్రభువును నమ్ముకున్నామని మా బంధువులు కూడా దూరమైపోయారు. హాస్పిటల్‌లో నా భర్తగారు మాత్రమే అన్ని చేశారు. మా ఇరువురికి ప్రభువే తోడుగా ఉండినాడు. ఈ మహా విపత్తు నుండి కాపాడిన ప్రభువుకు వందనములు.

2002 నుండి చీరాలలో కరపత్రాలు పంచడం ప్రారంభించాను. మా బాబు పేరు రమేష్. యం.సి.ఎ. చదివి హైదరాబాదులో ఉద్యోగము చేస్తున్నాడు. నా కుమారుని చదువుకు అవసరమైన ధనము దాదాపు ఒక లక్షా ఇరవై వేలు రెండు మూడు రోజుల్లోనే ప్రభువు సమకూర్చి ఇచ్చాడు. చీరాలలోనే మందిరము ప్రక్కగా ఒక అపార్టుమెంటు కట్టితే అందులో ఒక ఫ్లాటు కొన్నాము. మా కొరకు ప్రార్థించండి.

# యోగ్యురాలు

7

(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)

రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.

**వర్షము కొరకు ప్రార్థించగా వర్షము కురిసెను :**

దగ్గుబాడులో రైతులు కొందరు అమ్మగారి దగ్గరకు వచ్చి అమ్మా! విత్తనాలు వేసే సమయం దాటిపోయింది. ఇంకనూ వర్షాలు రాలేదు అని చెప్పిరి. వారందరితో విత్తనములు తీసుకొని నా దగ్గరకు రండి. నేను ప్రార్థన చేస్తాను. వర్షము దేవుడు పంపబోవుచున్నాడని చెప్పెను. అనేకులగు రైతులు అమ్మ ప్రార్థనమీద ఆశగల్గి విత్తనములతో ఆమె దగ్గరకు చేరిరి. విశ్వాసముతో అమ్మ ప్రార్థించిరి. అద్భుతరీతిగా ఆ సంవత్సరం మంచి వర్షములు ప్రార్థించిన వెంటనే కురిసెను. అందరు ప్రభువును ఘనపరచిరి. కొందరు ప్రభువు సేవలో నున్నారు.

**దయ్యములు - ఆదిశక్తి తిరిమి వేయబడుట :**

ప్రభువు తన శిష్యులకిచ్చిన వాగ్దానములు సువార్త ప్రకటించుడి, దెయ్యములు వెళ్ళగొట్టుడి, దేవుడే తన శక్తిని ఋజువు చేసెను. పావులూరులో కోటమ్మ అనే స్త్రీకి ఆదిశక్తి అనే దెయ్యం పట్టుకొనెను. సంతోషమ్మగారు ప్రార్థన చేయగలిగెను. వెంటనే ఆమెలోనున్న చీకటి శక్తి వెళ్ళి పోయెను. అమ్మ, మరికొందరు స్త్రీలు కలిసివెళ్ళి కోటమ్మను మధ్య కూర్చోబెట్టుకొని, ఏకీభవించి ప్రార్థించగా స్వస్థత కలిగినది. ఆ కోటమ్మ దేవుని పరిచర్యలో నున్నది. దెయ్యములపై గొప్ప అధికారము కలిగియుండేది. ఆ తర్వాత ఆమె కొరకు అమ్మ ప్రార్థించగా ఇంకనూ ఇద్దరు పిల్లలు కూడ కలిగిరి. ప్రతిదినము ఉదయకాలానికి ఎవరో ఒకరు రోగపీడితులు, దెయ్యాల పీడితులు ప్రార్థన కొరకై వచ్చేవారు. వారందరికి ప్రార్థనలు చేసేది. జబ్బుల బాధలతో వచ్చినవారు స్వస్థతపడి వెళ్ళేవారు. అమ్మ చేయి వేయగానే దెయ్యాలు పేరు చెప్పి వెళ్ళిపోయేవి. దేవుని చిత్తములో నడిచే పద్ధతి అమ్మలో కనపడును. ప్రతి స్వస్థతకు దేవునికే మహిమ చెల్లించేది.

**పాముకాటు విషం పోవుట :**

గ్రామ ప్రాంతములలో సర్పములు కరచే పరిస్థితులు ఎక్కువ. పాము కరచి నురుగులు క్రక్కుతూ వచ్చిన వారికి విశ్వాసంతో ప్రార్థించి అనేకులను స్వస్థపరిచేది. ఒకసారి మోషేగారికి పాము కరిచినది. అందరూ పంతులుగారికి పాము కరచినది అని విచారిస్తుండగా, అమ్మగారు ఎంత మంచి దేవుడవయ్యా, అని ప్రభువును స్తుతించెనట. మోషేగారు అందుకు సణుగుకొన్నారట. అంతలో డాక్టరు వచ్చెను. మందు వేయనీయలేదు. అమ్మ, సంఘము విశ్వాసంతో ప్రార్థించిరి. ప్రభువే ఆ విషమును విరిచివేసెను. ప్రభువు శక్తి అనేకులకు ఋజువయ్యెను.

తేళ్ళు కరచిన వారనేకులు ప్రతిరోజు ప్రార్థన కొరకై వచ్చేవారు. విశ్వాసంతో పో, తగ్గిపోతుంది అని మాట చెప్పేది అమ్మ. వెంటనే తాకకుండానే స్వస్థతలు జరిగేవి. పాము, తేలు, కుక్కకాటు విషములన్నియు ప్రార్థన ద్వారా పోగొట్టేది.

**విరిగిపోయిన కుటుంబాలు బాగుచేయుట :**

అమ్మగారి సేవలో ముఖ్యమైన భాగము కుటుంబముల సేవ, స్త్రీలతో సంప్రదించి వారి దుఃఖములు పోగొట్టే రీతిలో అమ్మ దేవుని కృపను గూర్చి బోధించేది. ఎందరో హిందూ స్త్రీలు వారి పాడైన కుటుంబ జీవితమును బాగుచేసుకొనిరి. ఈ దినములలో కుటుంబముల వినాశకుడు సాతానుడు అనేక కుటుంబాలు చీల్చివేస్తున్నాడు. విడాకులు ఎక్కువైపోతున్నాయి. అమ్మ ఆ రోజులలో విడాకులు అయిపోయిన కుటుంబములను కూడ తిరిగి కట్టగలిగినది.

ఒకరోజు దేవుని ఆత్మ ప్రేరేపణ వల్ల దగ్గుబాడులో నున్న ఒక డాక్టరుగారి భార్య దగ్గరకు సువార్త కొరకు వెళ్ళినది. అప్పటికే ఆమెను భర్త బాగుగా కొట్టియుండెను. ఆమె ఆత్మహత్యకు సిద్ధపడి ప్రయత్నించుచుండెను. సంతోషమ్మగారు వెళ్ళి బలముగా ఆమెను హెచ్చరించి ప్రార్థించెను. అమ్మా! నీవు పాస్టరుగారి కుమార్తెవు గదా! ఎందుకిలాంటి ప్రయత్నము? అని గద్దించి ప్రార్థించెను.

వెంటనే దేవుని ఆత్మ ఆమె మీదకు వచ్చి ఆమె మారుమనస్సు పొందెను. తిరిగి ఆ కుటుంబము కట్టబడెను.

కుంచాల మణెమ్మగారి కుటుంబం విడాకులిచ్చు కున్నారు. వేరుగా జీవిస్తుండగా సంతోషమ్మగారు మణెమ్మను రక్షణలోనికి నడిపించిరి. భర్తను క్షమాపణ అడిగించి, తిరిగి ఆ కుటుంబమును ఐక్యపరిచిరి. ప్రతి విషయం ప్రార్థించి ప్రభువును అడిగి చేసేవారు. గ్రామాలలో నుండే అన్ని కుటుంబాల విషయం ప్రభువు దగ్గర ప్రార్థిస్తూ ఉండేది. ఒక్కొక్క రాత్రి అంతయు ప్రార్థించి, లేచుటకు శక్తిలేక అలాగే పండుకొని యుండేది. ప్రతి చిన్న సమస్య ప్రభువుతో చెప్పి విజ్ఞాపన ప్రార్థనలు చేస్తూ ఉండేది. కుటుంబాల పునాదియే సేవకు పునాదిగా తలంచేది.

స్త్రీలను ఎక్కువమందిని సమకూర్చి కుటుంబము నందుండవలసిన రీతులు ఎక్కువగా నేర్పించేది. స్త్రీ బాగుపడితే కుటుంబం బాగుపడుతుంది అనే సిద్ధాంతమును ఎక్కువగా చెప్పేది. కుటుంబ ప్రార్థన తప్పక ప్రతి ఇంటిలో క్రమముగా జరుగవలసియున్నదనియు, వారు కుటుంబ ఆరాధనలు చేయుచున్నదీ లేనిదీ ఉదయకాలం వారి ఇండ్లకు వెళ్ళి తనిఖీ చేసేది. తన బిడ్డలకంటే విశ్వాసులను ఎక్కువ ప్రేమించెను.

### సేవలో చేదు అనుభవాలు :

సద్భక్తితో బ్రతుక నుద్దేశించువాడు తప్పక శ్రమల ననుభవింపవలసియున్నది అనే వాక్యంను తరచుగా సంతోషమ్మగారు చెప్పేవారు. దేవుని సేవలో ఎంతో ఆనందం ఉన్నది. గాని శత్రువైన సాతానుని గట్టి ఎదిరింపు కూడా ఎక్కువగా నుండును. సేవలో సాతాను వాడుకొను మనుష్యులు అనేకులు ఎదిరించేవారు. దూషించేవారు. కొందరైతే సమీపస్థులవలె నటించి, వ్యతిరేకమైన ప్రచారములు చేసేవారు. ఎన్నియున్ననూ సంతోషమ్మగారు నిరాశ నెరుగరు. దేవుని సేవకు అధికమైన ప్రాధాన్యత నిచ్చి సాగిరి.

దగ్గుబాడులో లూథరన్ వారికి బాప్టిస్టు వారికి ఎప్పుడూ ఏదో ఒక తగవు ఉండేది. బాప్టిస్టు వారందరు ఏకమై ఈ మోషే పాస్టరు మా మాట వినడంలేదు. తగాదాలు వద్దంటున్నాడు అనే అపార్థాలతో – మోషే పంతుల్ని చంపితేగాని ఈ పరిస్థితి మారదు అని ఏకమై దొమ్మీగా వచ్చుచుండిరి. చాలా భయము కలిగెను. సంతోషమ్మగారు మోషేగారితో అయ్యా! మీరిక్కడే కూర్చుని ఉండండి అని ధైర్యము చెప్పి అమ్మ, సత్యవతమ్మ కలసి ప్రభువు దగ్గర ప్రార్థించిరి. ఆశ్చర్యకరంగా ఆ వచ్చిన ఆందోళనకారులు మౌనముతో తిరిగి వెళ్ళిరి.

సంతోషమ్మగారి పిల్లలు కొన్నిసార్లు జబ్బుపడి పోయినపుడు మోషేగారు చాలా ఆందోళన చెందేవారు. అందరిని ప్రార్థించమని చెప్పేవాడు. ఏవేవో మందులు వాడుకోమనేవారు. అయితే అమ్మగారు మాత్రం నేను ప్రార్థించుచున్నాను. ప్రభువు నాకు చెప్పకుండ ఏమీ చేయడు అని ధైర్యంగా మాట్లాడేది. ఇంటిలో జరుగబోయే ప్రతి విషయాన్ని ప్రభువు అమ్మగార్కి తెలిపేవారు.

సంతోషమ్మగారు టీచర్‌గా పనిచేసే దినాలలో ఒకరోజు పాఠశాల తనిఖీకి ఇన్‌స్పెక్టరు వచ్చారు. అప్పుడు సంతోషమ్మగారు తల దువ్వుకోలేదని రిపోర్టులో అభ్యంతరం వ్రాసి వెళ్ళాడు. అమ్మ ఎన్నడు అందంగా ఉండాలని ప్రయత్నించేది కాదు. ప్రభువు దగ్గర దీక్షతో ప్రార్థించినది. ప్రభువు ఆ ఇన్‌స్పెక్టర్ మనసు గలిబిలి చేశాడట. వారం రోజులకు అతనే తిరిగి వచ్చి అమ్మగారిని క్షమాపణ కోరి వెళ్ళెను. సేవను బట్టి వచ్చే ప్రతి సమస్యలోను ఎక్కువ ప్రార్థన చేసుకుంటూ ఉండేది.

### సమస్యల సాధనలో ప్రార్థన పట్టుదల

మానవ జీవితంలో అనేక సమస్యలు ఎదురగు చుండును. తనకు సమయము తక్కువేయని తలంచు సాతానుడు – సమస్యలు సృష్టించి అవిశ్వాసములోనికి లాగును. ఆ విషయమును గ్రహించిన సంతోషమ్మగారు పట్టుదల గలిగి ప్రార్థించి జవాబు పొందుచుండెడిది. విశ్వాసపూరితమైన ప్రార్థన ద్వారా జయములు చూచు అనుభవములు ఎన్నో కలిగియుండినది.

# గిద్యోనీయులు

ప్రపంచమంతటా గిద్యోనీయులు దైవ వాక్యమును పంచుట ద్వారా గొప్ప సేవ చేయుచున్నారు. అటువంటి వారిలో అనేకులు నా స్నేహితులు.

నెల్లూరు పట్టణములో శ్రీ కోటా సత్యకీర్తిగారు కొద్దికాలము క్రితము నా రచనల ద్వారా పరిచయమై నా రచనలు నాలుగు సెట్లు నా వద్దనుండి తెప్పించుకొని (కొనుక్కొని) ఇతరులకు ఇచ్చారు.

పోయిన నెలలో వారి జన్మదినమున వారిని చూడవెళ్ళినపుడు గిద్యోనీయుల సాక్ష్యములు అను గ్రంధము నాకిచ్చారు. అది గిద్యోనీయుల సాక్ష్యములు అనునది. అందలి సాక్ష్యములను ప్రతినెల ఒకటి తెలుగులో ప్రచురించదలచాము.

నెల్లూరువాస్తవ్యులు శ్రీ ముద్దా విల్సన్ సామ్యూల్‌గారి ద్వారా పరిచయమైన శ్రీ కోటా సత్యకీర్తిగారికి నా వందనములు.

**గిద్యోనీయుల సాక్ష్యములు - 1**

పియస్పుకి మైదుత్తరాయ్ అనే గ్రామములోని గవర్నమెంటు బాలుర స్కూలులో క్రొత్తనిబంధన గ్రంధములు పంచిపెట్టిన తర్వాత బయలుదేరబోయే సమయములో చినిగిపోయిన దుస్తులు ధరించిన పదిహేను సంవత్సరముల వయసుగల బాలుడు వచ్చి తనకు 13 క్రొత్తనిబంధనలు ఇవ్వమని అడగడం మొదలుపెట్టాడు. అయితే గిడియన్సు చాలా సౌమ్యంగా నిరాకరించారు. అయినప్పటికి ఆ బాలుడు క్రొత్తనిబంధనల కోసం గోజాడసాగాడు. కొంచెం సేపటికి అతను కన్నీళ్ళతో అడగడం మొదలుపెట్టాడు. కొంచెం కదిలించబడిన గిడియన్స్ పదమూడు క్రొత్త నిబంధనలు నీవేమి చేసుకుంటావు? అని అతనిని అడిగారు. అందుకు అతను ఇలా చెప్పాడు.

నేను కూడా మూడు సంవత్సరముల క్రితం ఈ స్కూలులో చదువుకున్నాను. అప్పుడు గిడియన్సు బ్లూ రంగు అట్టవేయబడిన ఒక క్రొత్త నిబంధనను నాకిచ్చారు. నా తండ్రి యొక్క ఆకస్మిక మరణం వలన నా కుటుంబమునకు ఆధారముగా ఉండడానికి నేను స్కూలు మానివేశాను. మా నాయన మాకు వదిలివెళ్ళిన కొన్ని పశువులను బయట ప్రదేశములో మేపడం కోసం నేను ప్రతిదినము వెళ్ళేవాడ్ని. పశువులు మేస్తుంటే నేను ఆ బ్లూ అట్టవేయబడిన క్రొత్త నిబంధనను చదువుకుంటూ ఉండేవాడ్ని. నాతోపాటు పశువుల కాపరులైన పిల్లలు నా చేతిలోని క్రొత్తనిబంధన విషయం ఆసక్తి కలిగి ఉండేవాళ్ళు. అప్పుడు నేను వారికి ఇందులోని కధలను చదివి వినిపిస్తుంటే వారంతా నా చుట్టూ కూర్చుని వినేవారు.

ఒకరోజు మత్తయి సువార్త 6-9-13లోని ప్రభువు నేర్పిన ప్రార్ధన చదువుతుంటే నేను కూడా అలా ప్రార్ధించాలనిన ప్రేరణ కలిగింది. రోజులు గడిచేకొలది క్రొత్తనిబంధన చదివే కొలది యేసును గురించి ఇంకా తెలుసుకోవాలనే ఆశ పెరుగసాగింది. స్థానికుడైన పాస్టరు గారి దగ్గరకు వెళ్ళి యేసును గురించి ఇంకా చెప్పమన్నాను. ఆ పాస్టరుగారు యేసు ప్రభువును గూర్చిన సువార్తను చెప్పి ఆయన ఏవిధముగా మన పాపముల కొరకు సిలువమీద మరణించి తిరిగి లేచినది చెప్పాడు. అప్పుడు నేను యేసుప్రభువును నా రక్షకునిగా అంగీకరించి తర్వాత నా అనుభవాలను పశువుల కాపరులైన నా స్నేహితులతో పంచుకున్నాను. ఆ కాపరులలో కూడా చాలామంది తమ పాపములను యేసు వద్ద విడచి ఆయనను ప్రార్ధించ నారంభించారు. యేసును తమ స్వరక్షకునిగా ప్రార్ధించనారంభించారు అని చెప్పాడు. అప్పుడు గిడియన్సు సంతోషంతో ఆ బాలునికి 13 క్రొత్తనిబంధనలు ఇచ్చి ఆ బాలుని కొరకు ప్రార్ధించి తంజావూరులోని క్యాంపుకువెళ్ళారు.

---

## విజ్ఞప్తి

ప్రియపాఠకులకు

మీరు హన్నాకృపలోని నా ఆన్‌లైన్‌లో డబ్బులు వేసినందుకు నా వందనములు, కృతజ్ఞతలు. అయితే అలా డబ్బులు వేసిన వారిలో కొందరు వెంటనే నాకు ఫోన్ ద్వారా తెలియపరచనందువలన మాకు చాలా ఇబ్బందిగా ఉన్నది.

దయయుంచి ఆన్‌లైనులో సహాయము పడిన వెంటనే 9866 716 506కు ఫోన్ చెయ్యమనవి.

# ఎక్కడ ప్రేమ ఉన్నదో అక్కడ దేవుడు ఉన్నాడు 18

**- లియో టాల్‌స్టాయ్**

రష్యాలోని ఓ చిన్న పట్టణంలో మార్టిన్ అనే ఓ వృద్ధుడు నివశిస్తున్నాడు. బజారు ప్రక్కన ఉన్న ఓ ఇంటి వరండాలో ఉన్న ఓ చిన్న గదిలో నివశిస్తున్నాడు. బజారు వైపుగా ఆ గదికి ఒక కిటికి ఉన్నది. తన గదిలో కూర్చుని చెప్పులు కుడుతూ కిటికీలో నుండి చూస్తే బజారులో నుండి నడిచే మనుష్యుల కాళ్ళు ఆ కాళ్ళకు వేసుకొనిన చెప్పులు మాత్రం తనకు కనిపిస్తాయి. చాలాకాలంగా అతను చెప్పులు కుట్టుచున్నందున నడిచేవారి పాదాలకు వేసుకొనిన చెప్పులను బట్టి ఆ చెప్పులు వేసుకొనిన మనుష్యుల వివరములు చెప్పగలడు.

అటువంటి చెప్పులు నాలుగయిదు సార్లు రిపేరుకు తన దగ్గరకు వచ్చినవే. మంచి దారమును తోలును ఉపయోగించి నందువలన ప్రజలు ఎక్కువగా అతని దగ్గరకు వచ్చినందువలన అతనికి తీరుబడిలేనిపని. అదీ కాక అతను రిపేరుకు ఎక్కువ డబ్బులు అడుగడు. ఎవరైనా పని ఇస్తే రేపురా మాపురా అని వారిని తిప్పడు. యదార్థముగా ప్రవర్తించేవాడు.

మార్టిన్ చాలామంచివాడు. వృద్ధాప్యమున తన ఆత్మను గురించి ఎక్కువగా దేవుని గురించి ఆలోచించేవాడు. యవ్వనములో ఒక యజమాని దగ్గర పనిచేసాడు. అప్పుడు అతని భార్య మూడు సంవత్సరాల మగపిల్లవానిని తనకు వదిలి చనిపోయింది. అంతకుముందు పుట్టిన పిల్లలందరు చిన్నప్పుడే చనిపోయారు. మొదట్లో ఈ పిల్లవానిని తన అక్కగారి ఇంట్లో వదలి పెడదామనుకున్నాడు. కాని క్రొత్త మనుష్యులతో అతను ఇక్కడ ఉండగలడో లేడో అని తన దగ్గరే ఉంచుకున్నాడు. అప్పుడు తను పనిచేస్తున్న యజమానిని విడచి చిన్న గది బజారు ప్రక్కన సంపాదించు కొని చెప్పులు కుడుతూ తన కుమారునితో అక్కడే నివశించాడు. పిల్లవాడు పెద్దవాడై తనకు కొంత సహకారిగా ఉన్నాడు. అలా పది సంవత్సరాల వయస్సులో ఒక రోజు కాలిపోయేంత జ్వరము వచ్చి వారం రోజులు ఎన్నో మందులు వాడినా బ్రతుకలేదు.

మార్టిన్ ఎంతో కృంగిపోయాడు. హృదయంలో దేవునికి వ్యతిరేకముగా ఎంతో సణుగుకున్నాడు. తనే చనిపోవాలనుకున్నాడు. తన ఒక్కగానొక్క కుమారుని తీసుకెళ్ళావు కనుక నన్ను కూడా చంపెయ్యి అని దేవుని ప్రార్థించేవాడు. చివరికి చర్చికి వెళ్ళడం మానివేశాడు.

ఒకరోజు తన స్వంత గ్రామము నుండి ఒక యోగి వచ్చాడు. ఆయన గత ఎనిమిది సంవత్సరాలుగా "ట్రెయిటా ఆశ్రమము"లో జీవిస్తూ దేశదేశాలు తిరుగుతూ మార్టిన్ వద్దకు వచ్చాడు. మార్టిన్ తన హృదయములోని దుఃఖమంతా అతనికి చెప్పాడు. నాకు బ్రతకాలని లేదు. కనుక నన్ను చంపివెయ్యమని ఆ దేవుని అడుగుతున్నాను అన్నాడు.

ఆవిధంగా అడగడానికి నీకేమాత్రం హక్కులేదు మార్టిన్. దేవుని కార్యాలు మానవునికి అర్థం కావు. మానవులను ప్రేమించి వారికి ఏదిమంచిదో అదే ఆయన జరిగిస్తాడు. నీవు జీవించి ఉండాలని దేవుని నిర్ణయము అయితే నీవు నీ కొరకు మాత్రమే జీవిస్తున్నందున దేవుని చిత్తము నీలో నెరవేర్చబడలేదు.

నేను నాకోసం కాక మరి ఎవరికోసం జీవించాలి? అన్నాడు మార్టిన్. దేవుని కొరకు నీవు జీవించడం మొదలుపెట్టినపుడు నీలో సంతోషం పెల్లుబుకుతుంది. ఇక నీవెన్నడు దేవునిపై సణుగవు అన్నాడు ఆ యోగి.

మార్టిన్ కొంచెం ఆలోచించి – మన దేవుని చిత్తం ఎలా కనుగొనగలము? దేవుని కొరకు ఎలా జీవించగలము.

మానవుడు దేవుని కొరకు ఎలా జీవించాలో – యేసుక్రీస్తు మనకు చూపించాడు. నీవు ఒక బైబిలు కనుక్కొని చదువు. సువార్తలలో అప్పుడు దేవుడు మనల్ని ఎలా జీవించమన్నాడో నీకు అర్థమవుతుంది అన్నాడు.

ఈ మాటలు మార్టిన్ హృదయములో లోతుగా నాటుకొనిపోయాయి. ఆ సాయంకాలమే బజారు వెళ్ళి పెద్ద అక్షరాలు కలిగిన క్రొత్త నిబంధన గ్రంథము కొని తెచ్చాడు. ఒక్కోసారి అలా బైబిలును మైమరిచిపోయి చదువుతూ ఉంటే దీపపు బుడ్డిలోని కిరసనాయిలు పూర్తిగా అయిపోయేది. అలా చదివేకొలది అతని హృదయభారమంతా పోయి రాత్రిపూట పండుకొనినపుడు హృదయము తేలికగా

అనిపించేది. దేవునికి స్తోత్రము దేవుని నామమునకు మహిమ కలుగును గాక అనే మాట – ప్రభువా! నీ చిత్తం సిద్ధించుగాక అని పెద్దగానే పలుకుచుండేవాడు.

సెలవు దినాలలో బయటకు వెళ్ళి కొంచెం టీ త్రాగి వచ్చేవాడు. ఎవరైనా పిలిస్తే కొంచెం ఓడ్కా కూడా త్రాగేవాడు. పూర్వం ఎప్పుడైనా ఓడ్కా తీసుకుంటే అతివాగుడు. చిన్న చిన్న తగాదాలు చేస్తుండేవాడు. కాని ఇప్పుడు బయటివాళ్ళతో జీవితం తేలికగా ఉన్నది. ఉదయం నిద్రలేచి కాలకృత్యాలు ముగించి, భోజనం చేసి పెట్టెలో బైబిలు తీసి బల్లమీద పెట్టి కొంచెం చదివి, తర్వాత తన పని వస్తువులు అన్ని బల్లమీదకు చేర్చి పనిచేస్తూ వాక్యాన్ని ధ్యానము చేసేవాడు. సాయంకాలం దీపపు బుడ్డి పెట్టుకొని నిద్ర వచ్చేదాక చదివేవాడు. చదివే కొలది బైబిలు బాగా అర్థం అవుతుంది.

ఒకరోజు లూకాసువార్త చదువుతు ఉన్నాడు. ఒక చెంపమీద కొట్టినవానికి రెండవ చెంపను కూడా చూపండి. నీ పై కండువా తీసుకొనేవానికి నీ చొక్కాని కూడా తీసుకోనివ్వు. అడిగినవాళ్ళకు ఇవ్వండి. ఇతరులు మీ పట్ల ఎలా ప్రవర్తించాలని మీరు ఆశిస్తారో అదేవిధంగా మీరు ఇతరుల పట్ల ప్రవర్తించండి. ఇంకా ప్రభువు చెప్పిన ఈమాటలు కూడా చదివాడు. నేను చెప్పింది చెయ్యకుండా నన్ను ప్రభువా, ప్రభువా అని పిలవడము ఎందుకు? నా దగ్గరకు వచ్చి నా మాటలు విని వాటిని అనుసరించేవాడు ఎలాంటివాడో చెపుతాను. అలాంటి వాడ్ని భూమి లోతుగా త్రవ్వి రాతిమీద పునాదివేసిన ఇల్లు కట్టుకున్నవానితో సమానము. అతడు తన ఇంటిని సక్రమమైన పద్ధతిలో కట్టాడు కనుక వరదలు వచ్చి నది ప్రవాహం ఆ ఇంటిని కొట్టినా ఆ ఇల్లు కూలిపోలేదు.

ఇది చదివి మార్టిన్ కంటి అద్దాలు తీసి బల్లమీద పెట్టి మోచేతుల బల్లమీద ఆన్చి – తన జీవితం బండమీద పునాదివేసిన వానివలె ఉన్నదా? అని ఆలోచించాడు. దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ దేవా నన్ను సరైన దారిలో నడిపించు అని మనసులో ప్రార్థించుకొని రాత్రి భోజనము చేసి మంచముమీద పండుకున్నాడు. మళ్ళీ లేచి లూకా ఏడవ అధ్యాయము చదువసాగాడు. శతాధిపతిని గురించి, విధవరాలి కుమారుని గురించి, యోహాను శిష్యుల ప్రశ్నల గురించి, తర్వాత ధనవంతుడైన పరిసయ్యుడు ప్రభువును ఇంటికి ఆహ్వానించాడు. కాని గౌరవించలేదు. పరిసయ్యుడు ఆయన పాదములకు నీళ్ళియ్యలేదు. ఆయనను ముద్దుపెట్టుకోలేదు. నేను పరిసయ్యుని వలె ఉన్నాను అనుకున్నాడు మార్టిన్. నేను కూడా ఎప్పుడు నా టీ విషయం, నా గది వేడి చేసుకొనే విషయం ఆలోచిస్తుంటాను. ప్రభువు నా దగ్గరకు వస్తే నేను గౌరవంగా చూడాలి అనుకున్నాడు మార్టిన్. అలా ఆలోచిస్తూ నిద్రలోకి జారిపోయాడు.

మార్టిన్‌కు ఎవరో తన చెవిమీద ఊదినట్లు అనిపించింది.

తలపైకెత్తి – ఎవరక్కడ? అన్నాడు కొంచెం ఆగి తలుపువైపు చూచాడు. ఎవరూ కనిపించలేదు.

మార్టిన్ – రేపు ఉదయం నేను వస్తాను. వీధివైపు కనిపెట్టి ఉండు. మార్టిన్ లేచి నిలుచున్నాడు. ఈ స్వరము తను కలలో విన్నాడా? లేక వాస్తవమా? ఆలోచించాడు. చాలాసేపు ఆలోచించి పండుకొని నిద్రపోయాడు.

✦ ✦ ✦

మరునాడు పెందలకడలేచి ప్రార్థన చేసుకొని గది మూలలో మంట పుట్టించి స్టౌ ముట్టించి పొయ్యిమీద కేబేజి సూపు కాయడం మొదలుపెట్టాడు. కిటికి ప్రక్కన కుర్చీలో కూర్చుని బయటకు చూస్తూ రాత్రి జరిగినది నిజమా? కలా? అని ఆలోచిస్తూ ప్రారంభించాడు. అయితే పనికంటే ఎక్కువగా కిటికీల గుండా బయటకు చూస్తున్నాడు. కుంపటిమీద సూపు ఉన్నది. ఎప్పుడైనా తనకు అలవాటు లేని చెప్పులు కాని, బూట్లు కాని వేసుకున్నవారు కిటికీలో నుండి కనబడితే అతని ముఖము కొరకు చూసేవాడు.

కొంచెం సేపటికి తనకు తెలిసిన బూట్లు కలిగిన వ్యక్తి కనిపించాడు. అతను స్టెపెంటా. చాలా వృద్ధుడు. తన వీధిలో ఓ వ్యాపారి అతని ఆదరించి తన ఇంటిలో ఉంచుకున్నాడు. ఏవైనా చిన్న పనులు ఉంటే అతనికి చెబుతారు. అతని చూసి మరలా తన పనిలో మునిగాడు మార్టిన్. కొంచెంసేపు పనిచేసి మరలా కిటికీలో గుండా చూశాడు. స్టెపెంటా తన చేతిలోని కర్రను గోడకు ఆనించి నిలుచున్నాడు. అతను పడిపోకుండా కర్రమీద ఆధార

**తరువాయి భాగం 24 వ పేజిలో**

క్విజ్

## జనవరి నెల ప్రశ్నలు 92

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**ఓబద్యా**

**1. అబ్రాహాము సంతానమైన ఏశావు అన్యజనుడా? ఎట్లా నిరూపించగలవు?**

## ఈ నెల పోషకులు :

**నవంబర్ 22 నుండి డిసెంబర్ 22, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2500 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2500 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి,మార్కాపురం | | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 700 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ వై.యస్.ప్రకాష్‌రెడ్డి | పులివెందుల | 3000 |
| డా॥ ఇ.వినయ్‌కుమార్,అపోలో | హైదరాబాద్ | 2500 |
| డా॥ సుగుణమ్మ | పులివెందుల | 2000 |
| శ్రీ బొకినాల ఇశ్రాయేలు | కోలవెన్ను | 1500 |
| సహోదరి టి. బేబి | పాలకోలు | 1500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాద్ | 1300 |
| శ్రీమతి బత్తుల ఆనీమేరి | హైదరాబాద్ | 1200 |
| డా॥ బి.డేవిడ్ లివింగ్‌స్టన్ | మార్కాపురం | 1000 |
| శ్రీ చంద్ర | తెనాలి | 1000 |
| శ్రీమతి జయశీలిని | యు.యస్.ఎ. | 1000 |
| శ్రీమతి శిఖాకొల్లి పార్వతి చంద్రశేఖర్, చీరాల | | 800 |
| శ్రీ చౌదరి, ఎల్.ఐ.సి. | చీరాల | 500 |
| శ్రీ కె. ప్రకాశరావు | నరసరావుపేట | 500 |
| శ్రీ అబ్రహాము | నరసరావుపేట | 500 |
| శ్రీ పి. దేవదానం | కందుకూరు | 200 |
| శ్రీమతి వేదమణి | పులివెందుల | 200 |

## డిసెంబర్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. వీరి రాజధాని పట్టణము ఆహాబు కట్టించినది. గాని ఆమోసు ప్రవచనములో వేరొక పట్టణము రాజధానిగా కన్పడుచున్నది. అవి ఏమిటో ఇలా మారుటకు కారణములు ఊహించండి. (1రాజులు 12,16 అధ్యాయములు గమనించండి)**

**జవాబు:** బేతేలు **ఆమోసు 7:13**

(ఇశ్రాయేలు రాజ్యము సొలోమోను కుమారుని కాలములో యెరోబాము నాయకత్వములో ఏర్పడినది. ఇశ్రాయేలీయులు తిరిగి ఆరాధించుటకు యెరూషలేమునకు వెళ్ళి దావీదు సంతతి వారి మీద అభిమానము పెంచుకొందురేమోనని యెరోబాము భావించి బేతేలులో దూడను పెట్టి ఇదే మీ దేవుడు అని వారు విగ్రహారాధన చేయుటకు ప్రోత్సహించాడు. (1రాజులు 12:29) కాబట్టి విగ్రహారాధనకు కారణమైన బేతేలును రాజధాని పట్టణముగా ప్రవక్తయైన ఆమోసు చూపించుచున్నారు)

**2. 4:లో చెప్పబడిన దంతశుద్ధి అంటే ఏమిటి?**

**జవాబు:** తినుటకు ఏమీ లేకపోవుట **ఆమోసు 4:6**

**డిసెంబరు నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**



**పాఠకులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తున్నాము.**



# విశ్వాసము - విజయము



గుంటూరు హాస్పిటల్‌లో చేరిన తర్వాత మూడు నెలలు హాస్పిటల్‌లో ఉండిన తర్వాత నడవడం మొదలు పెట్టాను. అప్పుడు ఒంగోలులోని హైస్కూలులో మా హెడ్‌మాస్టరుగారు జరిగిన సంగతంతా తెలుసుకొని నన్ను యస్.యస్.యల్.సి. చదవడానికి స్కూలులో ఎండాకాలం సెలవల తర్వాత చేరమన్నారు. ఇప్పుడు నా వయస్సు పదహారు పోయి పదిహేడవ సంవత్సరంలోకి వచ్చాను. హైస్కూలులో నన్ను ఎ సెక్షన్‌లో వేశారు. అంటే ఆడపిల్లలు ఉండే సెక్షన్.

సామర్లకోట విట్టెకర్ గర్ల్స్ హైస్కూలులో అందరూ ఆడపిల్లలే. మగపిల్లలు స్కూలు మొత్తంలో పదిమంది కూడా ఉండరు. అప్పుడు ఏమీ అనిపించేలేదు. అప్పుడు నా వయస్సు ఏడు సంవత్సరాలు. ఇప్పుడు పదిహేడు. అయిదు సంవత్సరాల చదువు బాధ్యతారహితంగా సాగింది. అయినా ఎక్కడ ఫెయిల్ కాలేదు. కాని పాసయింది మాత్రం కనీస మార్కులతో మాత్రమే.

ఇప్పుడు ఈ ఆరవ ఫారం. అంటే సిక్సు ఫారం. అదే హైస్కూలులో ఆఖరి చదువు. నా సీటు మాస్టారు గారు చేయిచాపితే అందేటంత దూరంలో మాత్రమే. నా వెనక అంతా ఆడపిల్లలు – అందరూ స్త్రీలు. నా బెంచీలో నలుగురు – చదువుల్లో హేమాహేమీలు ఉన్నారు. క్లాసు పరీక్షలలో ఫస్టు మార్కు సెకెండు మార్కు వారివే. నాకు చాలా తక్కువగా వచ్చేవి. నన్ను ఆ బెంచిమీద ఎందుకు కూర్చోమన్నారో నాకు తెలియదు. ఇప్పుడు ఆ బెంచీ మారడానికి వీలులేదు.

ఇంటివద్ద పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంది. అమ్మా నాయన ఇద్దరు ఉద్యోగాలు మానివేయాలని – సేవ చెయ్యాలని ఆలోచనలో ఉన్నారు. నాకు సరైన గుడ్డలు లేవు. మా పెదనాయన కొడుకులు నన్ను పిలిచి వారు వాడే ప్యాంట్లు చొక్కాలు కొన్ని ఇచ్చారు. ఇప్పుడు నేను వేసుకుంటున్న గుడ్డలకంటే అవి చాలా బాగున్నాయి. కొంత దిగులు పోయింది.

ఓ వారం గడచిన తర్వాత క్లాసు అయిపోయిన తర్వాత లేచి పుస్తకాలు పట్టుకొని వెనక్కి చూశాను. అలానే ఆగిపోయాను. ఆ అమ్మాయి... ఆ అమ్మాయే! అయితే ఇప్పుడు షిమ్మి వేసుకోలేదు. ఏమిటి వేసుకున్నది? గుండె ఆగిపోయినట్లుగా అనిపించింది. ప్రక్కనున్న అమ్మాయితో నవ్వుతూ మాట్లాడుతూ పుస్తకాలు తీసుకొని నా వైపు అలా నవ్వుతూనే చూసింది. ఆమె కండ్లు నా కండ్ల మీద క్షణం నిలిచాయి. నేను నిలబడిపోయాను. ఆ అమ్మాయి మిగిలినవారితో కలసి వాకిలి దాటుతూ నా వైపు చూచింది. చిన్న చిరునవ్వుతో వెళ్ళిపోయింది. మా క్లాసు మొదటి అంతస్తులో ఉంది. అందువల్ల పిట్టగోడ దగ్గర నిలబడి క్రిందికి చూస్తూ ఉన్నాను. మెట్లు దిగి మా క్లాసుపిల్లలు బయటికి వచ్చారు. ఆ అమ్మాయి వారిలో ఉన్నది. కొంచెం దూరం నడచిన తర్వాత ఆగి పైకి చూసింది. నేను తనకోసం అలా వేచి ఉన్నానని గమనించింది. తల వంచుకొని వెళ్ళిపోయింది. ఆ అమ్మాయికి నేను ఇంకా గుర్తు ఉన్నాను. ఇది నిజం. అలా నిలుచుని ఎంతసేపు ఉన్నానో..! ఆ అమ్మాయి వేసుకొనిన గుడ్డలు, మెడలో దండ, చెప్పులు అన్నీ ఖరీదైనవే. అయితే ఎంత ఖరీదో తెలియదు. అప్పటికి నా చెప్పులు రెండుసార్లు కుట్టించినవి, రిపేరు చేసినవి మనసుకు ఉల్లాసం అనిపించినా ఏదో పెట్టె బరువు గుండెమీద నిలుచున్నట్లు అనిపిస్తుంది. నిజంగా ఆ అమ్మాయి అందరికంటె అందమైనది. ఆ అమ్మాయిని అందరు గమనిస్తుంటారు. ఆ అమ్మాయి గురించి ఆలోచించాలన్నా ఒక అర్హత ఉండాలి. అది కూడా తనతో ఉన్నవారందరిలో హెచ్చుగా ఉండాలి. ఇంటికి వచ్చిన తర్వాత నీరసం అనిపించింది. తన సొంత వస్తువును ఎక్కడో ఎవరి చేతిలోనో పెట్టి వచ్చినట్లున్నది. నా వస్తువును నా కివ్వు అని అడగలేనిహీనదశలో నేనున్నట్లు అనిపించింది. నిజంగా ఈ స్కూలునే వదిలిపోయి వేరే స్కూలులో చేరగలిగితే ఎంత బాగుంటుందో అనుకున్నాను. ఇంతకుముందు బడికి

వెళ్ళడం, రావడం నిత్యకృత్యాలు. ఇప్పుడు అలా అనిపించడం లేదు. బడిలోనే ఉండిపోలేను. ఉదయం బడికి సిద్ధపడుతుంటే హైస్కూలు గంట మ్రోగింది. అది రోజు ఇలానే మ్రోగుతుంది. ఇప్పుడేంటి ప్రత్యేకంగా వినిపిస్తుంది? అది హైస్కూలు గోపురం నుండి మ్రోగడంలేదు కాని నా గుండె మీద మ్రోగినట్లుంది. మొదటిసారి అద్దంలో ముఖం చూసుకున్నాను. పౌడరు పెట్టుకున్నాను.

రెండవసారి గంట మ్రోగినప్పుడు అది ఇంకా నా ప్రక్కనే మ్రోగినట్లుగా అనిపించింది. ఇదో క్రొత్త భావన. ఇంతకాలంగా ఇది వింటున్న గంటే. క్రొత్తది కాదు. అయినా ఇప్పుడు అలా ఏదో తెలియరాని భావన నా హృదయంలో మెదిలింది. ఈ గంట ఇప్పటికి అరవై సంవత్సరాలుగా ఎంతమంది గుండెలమీద మ్రోగుతున్నదో..?

ఆ అమ్మాయి కూడా ఈ గంట విని ఉంటుంది. పుస్తకాలు చేతపట్టుకొని ఇంట్లో నుండి బయటకు వచ్చి ఉంటుంది అనుకొంటూ గబగబ పుస్తకాలు టైం టేబుల్ ప్రకారం సర్దుకొని బయటకు వచ్చాను. ఇంట్లోనుండి బయటకు రాగానే హైస్కూలు కనబడుతుంది. మూడవ గంటకి మిద్దెమీద హాలులో ప్రార్థనకు కూర్చుంటారు. హైస్కూలులోకి ప్రవేశించి ప్రహరీ గోడకు ఉన్న మెయిన్ గేటు ప్రక్కన మనుష్యులు నడవడానికి ఉన్న చిన్న గేటు కనబడేటట్లుగా క్లాసు దగ్గర నిలుచుని చూస్తున్నాను. రెండు నిమిషాలలో ఆ అమ్మాయి చిన్న గేటు తీసి వస్తుంది. మెయిన్‌గేటుకు కాలేజికి చాలాదూరం ఉంటే ఆ అమ్మాయిని ఇక్కడ నిలబడి చాలాసేపు చూడవచ్చును కదా! అనుకున్నాను. ఆ అమ్మాయి ప్రక్కన వాళ్ళ తమ్ముడు కూడా ఉన్నాడు. హైస్కూలు దగ్గరగా వచ్చినపుడు ఆమె కండ్లు ఎవరినో వెదుకుతున్నాయి. నా కోసం అయితే ఎంత బాగుండును అనుకున్నాను. ఆమె పైకి వెళ్ళడానికి మెట్ల వద్దకు వెళ్ళేటప్పుడు నేను బయలుదేరి కలుసుకున్నాను. నన్ను చూచినప్పుడు ఆమె కండ్లలో రిలీఫ్ కనిపించింది. పుస్తకాలు చేతినుండి మరోచేతికి మార్చుకుంటూ పలకరింపుగా నవ్వింది. నాకు నవ్వడానికి ధైర్యం చాలలేదు. థ్యాంక్యు అన్నాను. ఆమె కొంచెం ఆలోచించినట్లుగా ఉండి దేనికి థ్యాంక్యు అన్నది ప్రశ్నార్థకముగా. మీ స్వరము విన్నానుగా అన్నాను. వింటే? అన్నది. మృదువుగా ఉన్నది అన్నాను. పై మెట్టు ఎక్కి హాలులో ప్రవేశించి ఆడవారి వైపుగా వెళ్ళింది. నేను కూడా ప్రార్థనా హాలులో ఉన్నాను అని అప్పుడు గుర్తుకు వచ్చింది.

మిషన్ హాస్పిటల్‌లో చాలామంది చక్కని కేరళ నర్సులు చక్కగా తెలుగు మాట్లాడతారు. కాని ఈ అమ్మాయి కంటె మృదువైన స్వరము ఎవ్వరికి లేదు అనుకొంటూ వెళ్ళి కూర్చున్నాను. ఆమె అన్ని ప్రశ్నలే అడిగింది. ప్రార్థన అయిపోయిన తర్వాత ప్రక్కన ఉన్న గది మా క్లాసు. ఆమె ముందుగా తన సీట్లో కూర్చుంది. నా సీటులో నేను కూర్చున్నాను. ఇప్పుడు ఎవరో నా వైపు చూస్తున్నారని అనిపిస్తోంది. ఆ అమ్మాయి స్థలము నాకంటే ముందు ఉంటే ఎంత బాగుండును అనుకున్నాను. తల వెనక్కి త్రిప్పి ఆమెను చూసే ధైర్యము లేదు. ఇంగ్లీషు మాస్టారు వచ్చారు. నిన్న చెప్పిన పద్యము కంఠత పెట్టమన్నాను. వచ్చినవారు నిలబడండి అన్నాడు. మామూలుగా అయితే ఆ విషయం గుర్తు ఉండేది కాదు. నిన్న ఆ అమ్మాయి మా క్లాసు మా సెక్షన్ అని తెలిసిన తర్వాత ఇరవై నాలుగు గంటలు క్లాసు మనసులో ఉంది. మాస్టారు రేపు ఆ పద్యము చెప్పాలన్నాడు కదా అని కంఠత పెట్టాను బాగా వచ్చింది. ధైర్యంగా లేచి నిలుచుని చుట్టూ చూశాను. ఆ అమ్మాయి కూడా లేచి నిలబడింది. ఇంక ఎవరు లేవలేదు. మరలా ఆ అమ్మాయి కండ్లు నన్ను ఒక్క క్షణం కలిశాయి. ఇందాక నా వీపుకు గుచ్చుకుంటున్న చూపులు ఇప్పుడు నా కండ్లలో గుండా గుండెను తాకాయి అనిపించింది.

వెరీగుడ్ అన్నాడు మాస్టారు. ఆ అమ్మాయి వైపు చూసి మీ ఇద్దరేనా? అన్నాడు. అందరూ మా ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తున్నారు. ఎంత భాగ్యము అనుకున్నాను. చెప్పు అన్నాడు. చక్కగా తప్పులేకుండా ధైర్యంగా చెప్పాను. ఇప్పుడు ఆ అమ్మాయి భయపడుతున్నట్లుగా అనిపించింది. మాస్టారు కూర్చోండి అన్నాడు. హమ్మయ్య అనుకున్నాము. ఆ అమ్మాయి వైపు చూశాను. హమ్మయ్య అనుకొన్నట్లుగా కూర్చుంది.

ఇంగ్లీషు పద్యము ఇంత తొందరలో మా క్లాసులో మమ్మల్ని ఇలా కలుపుతుందని అనుకొన్నప్పుడు నేనెంతో పెరిగిపోయినట్లు అనిపించింది. హాఫ్ ఇయర్లీలో (అర్ధ సంవత్సర పరీక్షలు) ఫస్ట్ మార్కులు తెచ్చుకోగలను అనే ధైర్యము కలిగింది. కాని సెకెండ్ మార్కులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినా క్లాసులో తెలివిగల వాళ్ళ లెక్కలో చేర్చబడ్డాను. ఇల్లు ఇరుకైంది. రాత్రులు చదవాలంటే స్థలం సరిపోదు. ఇంతకుముందు ఒంగోలుకు తూర్పున ఆరు మైళ్ళ దూరం నుండి హైస్కూలు చదవడానికి వచ్చే స్టూడెంట్సులో సుబ్బారెడ్డి – కోటిరెడ్డి అనే ఇద్దరు మా ఇంటికి దగ్గరగా ఓ రూము తీసుకొని ఓ ముసలామె అన్నం వండుతుండడం వల్ల వారి ఊరికి నడక తప్పింది. సుబ్బారెడ్డి కూడా నా క్లాస్ – అయినా బి సెక్షన్. ఎప్పుడైనా ఉమ్మడి క్లాసు ఏర్పాటైనపుడు ప్రక్కన కూర్చునేవాడు. అతని సహవాసంలో రాత్రివేళ అతని రూంలో చదువుకొని అక్కడే పండుకొని తెల్లవారి ఇంటికి వచ్చేవాడ్ని.

ఒంగోలు వచ్చిన తర్వాత మా స్నేహం ఇంకా ముదిరిపోయింది. ఓ రోజు సైస్కూలు ముగిసే సమయానికి సైన్సు క్లాసులో నుండి వెళ్తుంటే ముగ్గురు మాస్టార్లు క్రింద తరగతులకు వెళ్ళే మాస్టార్లు నిలబడి ఉన్నారు. నేను వారికి నమస్కారము చేసి వెళ్తుంటే నన్ను ఆపారు. ఒరే నాటకంలో ఉంటావా? అన్నారు. ఉంటాను అన్నాను. నాటకం పేరు రిక్షావాలా. అందరూ పెద్దవాళ్ళు! కొందరు మాస్టార్లు కూడా అందులో పాత్రధారులు. నన్ను కూలివానిగా నటించ మన్నారు. మా తండ్రి రిక్షావాలా. ఫస్టు సీనులో నేను బెడ్డింగ్ మోస్తూ వస్తాను. మా నాన్న రిక్షా (సైకిల్ రిక్షా కాదు. అవి రాకముందు మనిషి లాగే రిక్షాలు ఉండేవి.) లాగుతూ వస్తారు. మా తండ్రిని చూసి తలమీద బెడ్డింగ్ దించి నాన్నను కౌగిలించుకొని నాన్న! అమ్మ చచ్చిపోయింది అని ఏడుస్తాను. తర్వాత రెండు సీనులలో కనబడతాను. నాటకం వేసేటప్పుడు నాకు మేకప్ ఏమిలేదు. ఎవరూ నన్ను పట్టించుకోలేదు. నేను లోపలి గదిలోకి వెళ్ళి నేలమీద మట్టి రెండు చేతులతో ముఖానికి పౌడర్‌లా పూసుకొని నా చొక్కాని భుజం మీద కొంచెం చించుకొని స్టేజిమీదకు వచ్చాను. నాటకం అయిపోయిన తర్వాత ఫస్ట్ ప్రయిజ్ 'కూలివాడు' అని మైక్‌లో చెప్పారు.

తెల్లవారి ఇంటివద్ద మా పెద్దనాయన కొడుకు నన్ను చూచి – నాటకంలో అంత ఏడుపు ఎలా ఏడ్చావురా? అని అడిగాడు.

లేదన్నా! నేను రిక్షావాలాను కౌగిలించుకొని ముఖం ఇటుత్రిప్పి పెద్దగా నవ్వు వస్తే నవ్వుతూ ఉంటే అందరూ నేను ఏడుస్తున్నాను అనుకున్నారు అన్నాను.

నాటకంలో బాగా నటించాను. ఫస్టుప్రయిజు వచ్చింది. కాని కొందరు 'ఒరే కూలి అబ్బాయ్' అని ఏడ్పించడం మొదలుపెట్టారు. నా క్లాసులో మా పేట అమ్మాయిలు కంగ్రాచ్యులేషన్స్ అని చెప్పారు. ఆ అమ్మాయి మాత్రం ఏ భావం కనిపించకుండా చూచింది. మీరు కంగ్రాచ్యులేషన్స్ చెప్పరా? అన్నాను.

కంగ్రాచ్యులేషన్స్ అని ముక్తసరిగా చెప్పింది. నాకు ప్రాణం ఉసూరుమన్నది. నాటకంలో బాగా నటించానని 'మాక్ పార్లమెంటులో' నన్ను అపోజిషన్ లీడర్‌గా పెట్టారు.

తర్వాత డిబేట్‌లో పాల్గొంటే ఫస్టు ప్రయిజ్ వచ్చింది. స్నేహితులు ఎక్కువయ్యారు. ఆ అమ్మాయి మీద ఆలోచనలు తగ్గుముఖం పట్టాయి.

ఆఖరి పరీక్షలు సమీపిస్తున్నాయి. చదువు బాగా సాగుతున్నది. పరీక్షలు మొదలైనపుడు మెట్ల ప్రక్కన నేలమీద కూర్చుని చదువుకుంటున్నాను.

ఇంటివద్ద చదివినది చాలలేదా అనిన కమ్మని గొంతు నా వెనుక నుండి. ఆ అమ్మాయి... గుండె గబగబ కొట్టుకుంటుంది. దగ్గరలో ఎవరూ లేరు. నా నోట మాట రాలేదు. ఆ అమ్మాయి ఆ మొదటి నవ్వు లాంటిది నవ్వింది.

ఇప్పటికి గుండె చప్పుడు తగ్గింది. ఆమె ముఖం చూస్తు ఎంత కాలానికి మీ మొదటి నవ్వు మళ్ళీ చూశాను అన్నాను.

ప్రశ్నలడిగే ధోరణిలోనే ఏ మొదటి నవ్వు? అన్నది అమాయకంగా ముఖం పెట్టి.

బంతి మీ చేతికిచ్చినపుడు నవ్వారే అది అన్నాను.

ఇంకా గుర్తుందా? మళ్ళీ ప్రశ్నే.

మీకు కూడా గుర్తుంది కదా అన్నాను.

గుర్తుంటే ఏమి లాభం? అన్నది. మళ్ళీ ప్రశ్న.

ఎందుకు లాభంలేదు? అన్నాను. ఇప్పుడు మీరే ఆ నవ్వు ఇచ్చారుగా అన్నాను.

ఇంకా పదిరోజులలో మనం ఎటు వెళ్ళిపోతామో అన్నది. అంతలో ఎవరో వచ్చారు. ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

పరీక్షలలో పాసయ్యాను. కాని చదువుకోవాలంటే కాలేజికి గుంటూరు వెళ్ళాలి. ఒంగోలులో కాలేజి లేదు. చదువుమాని ఏదైనా ఉద్యోగంలో చేరాలనుకున్నాను.

వెళ్ళొద్దు. నువ్వు బి.ఎ. చదవాలి. బి.డి. చదవాలి. సేవచెయ్యాలి. నిన్ను సేవకి సమర్పించుకున్నాను అన్నాడు నాన్న. కాని డబ్బులు ఎలాగ? నా తల్లిదండ్రులు సేవ చేస్తున్నారు. అమ్మ ప్రార్ధన చేస్తుంది. ఓ రోజు మిషన్ హాస్పిటల్ మీదుగా వస్తుంటే నా కాలు జబ్బు కనుక్కొన్న మెడికల్ సూపరిటెండెంట్ భార్య మా అమ్మను పిలిచింది. మీ అబ్బాయి ఒక్కడే ఫస్టు మార్కులతో పాసయ్యాడని విన్నాను. రాత్రి నేను మా ఆయనతో మాట్లడాను. గుంటూరు ఎ.సి. కాలేజిలో చదివించండి. నేను సహాయం చేస్తాను అన్నదంట. అమ్మ ఇంటికి వచ్చి నువ్వు వెళ్ళి దొరగారి భార్యకు కనబడు అన్నది. నేను వెళ్ళాను.

నువ్వు గుంటూరు ఎ.సి. కాలేజిలో ప్రీ యూనివర్సిటీలో రెండు సైన్సులు తీసుకోవాలి. అప్లికేషన్ తెప్పించి నా దగ్గరకు రా అన్నది. గుంటూరు నుండి ఎ.సి. కాలేజి అప్లికేషన్ తెప్పించి ఆమె దగ్గరకు వెళ్ళి ఆమె సైన్సు గ్రూపు వ్రాసి డబ్బులు ఇచ్చి హాస్టల్‌కి కట్టవలసిన డబ్బు ఆమె నేరుగా హాస్టల్‌కు పంపిస్తానని అన్నది.

ఎ.సి.కాలేజిలో అప్లికేషన్ తీసుకొని ప్రిన్సిపాల్‌గారి వద్దకు వెళ్తే సైన్సులో అరవై ఏడు మార్కులు, లెక్కలలో డెభ్బై రెండు మార్కులు వచ్చాయి కాబట్టి నీవు లెక్కల గ్రూపు అని వ్రాసి పో అన్నారు. లెక్కల క్లాసులో నాకేమి అర్ధం కావడంలేదు. గుంటూరుకు వచ్చిన దొరసాని నేను లెక్కల గ్రూపులో చేరానని తెలుసుకొని నువ్వు సైన్సు గ్రూపులో చేరేవరకు నా దగ్గరకు రావద్దు అన్నది. మళ్ళీ గ్రూపు మార్చుకోవడానికి నెలరోజులు పట్టింది.

ఎ.సి. కాలేజిలో డ్రమెటిక్ అసోసియేషన్‌లో సభ్యునిగా చేరాను. రెండు నాటకాలు వేశాను. పాసయ్యాను. ఇంటికి వచ్చిన తర్వాత దొరగారి ఇంటికి వెళ్లాను. అప్పటికే రాయవేలూరు మిషన్ హాస్పిటల్ నుండి డాక్టరు కోర్సులో (యం.బి.బి.యస్.) చేరడానికి అప్లికేషన్ తెప్పించి ఉంచారు. రాయవేలూరు మెడికల్ కాలేజి బోర్డు ప్రెసిడెంటుగా నన్ను చదివించిన వారే ఉన్నారు. అప్లికేషన్ నా కిచ్చి మీ నాయనతో సంతకాలు చేయించుకొనిరా అన్నారు. నేను మా నాయనకి అప్లికేషన్ ఇచ్చాను. యం.బి.బి.యస్.లో చేరడానికయ్యా ఈ అప్లికేషన్ అన్నాడు నాన్న. అదే నాయన! వీళ్ళు నన్ను డాక్టర్ చదివిస్తారంట అన్నాను.

నేను నిన్ను దేవునిసేవకు సమర్పించుకున్నాను కాని డాక్టరు చెయ్యడానికి కాదు అన్నాడు. సంతకం చెయ్యలేదు. ఆ అప్లికేషన్ తీసుకొని దొరసానమ్మ దగ్గరకు వెళ్ళాను. ఆమె చాలా బాధపడింది. కోపపడింది. మీ నాయన హెడ్ స్ట్రాంగ్ (తలబిరుసు) అన్నది.

అంతలో ఒంగోలులోనే డిగ్రీ కాలేజి ప్రారంభమైన దని వార్త. కాలేజిలో చేరడానికి అప్లికేషన్ తీసుకొని వెళ్ళాను. ఫిలాసఫీ గ్రూపు. మీరు ఇద్దరే ఫిలాసఫీ అన్నాడు గుమస్తా. మరొకరు ఎవరండి? అన్నాను.

సుబ్బారెడ్డి పిరకాల అన్నాడు.

అంటే మా సుబ్బారెడ్డి. నా స్నేహితుడు అక్కడే ఉన్నాడు. ఇక మేమిద్దరము కలసి మూడు సంవత్సరాలు ఈ కాలేజిలో చదవాలి. ఇద్దరం ఎంతో సంతోషించాము. కాలేజి ఎలక్షన్స్‌లో నువ్వు డ్రమెటిక్ సెక్రెటరీగా పోటీ చెయ్యి అన్నాడు.

నాకెవరు తెలుసు? అన్నాను.

ఎవరో తెలియాలా ఏమిటి? అందరూ ఈ కాలేజిలో క్రొత్తవారే కదా! నువ్వు మంచి యాక్టర్‌వి కదా అన్నాడు.

యాక్టర్ అయితే ఎలక్షన్‌లో గెలుస్తారా? అన్నాను.

సుబ్బారెడ్డి కాగితం మీద నా సంతకం చేసి ఎలక్షన్‌లో పోటీ చేస్తున్నట్లు కాగితం ఇచ్చాడు.

# మతమార్పిడి వాస్తవమా?

2

గుండాబత్తిని, విశాఖ

**15.** ఈ నెల 19వ తేది శనివారము రాజస్థాన్‌లోని కోటా స్టేషన్‌లో ఆంధ్ర నుండి కొంతమంది మతమార్పిడి చెందుటకు తీసుకొని రాబడినారట. ఆరెస్సెస్, భజరంగదళ్, విహెచ్‌పి కార్యకర్తలు వాళ్ళను కొట్టి, గాయపరచినారని న్యూస్ మాధ్యముల ద్వారా తెలుసుకొంటున్నాము.

**రాజస్థాన్‌లో 'మత'లబు :** అనంత నుంచి 300 మంది తరలింపు – కోటాలో అడ్డుకున్న కార్యకర్తలు – బాధితులపై దాడి; పోలీసులకు అప్పగింత – మతం మార్చేందుకు తెచ్చారని ఆరోపణ – వారంతా క్రైస్తవులే అని మిషనరీ వాదన – విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

(కోటా నుంచి ఈటీవీ ప్రతినిధి) : వారంతా ఆంధ్రులు. అనంతపురం జిల్లా వాసులు. సుమారు మూడు వందల మంది ఉంటారు. వారిలో 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్కులున్నారు. శనివారం సాయంత్రం రాజస్థాన్‌లోని కోటా రైల్వేస్టేషన్‌లో చెన్నై–జైపూర్ ఎక్స్‌ప్రెస్ నుంచి దిగారు. వారి వెంట కొందరు క్రైస్తవ సన్యాసులూ ఉన్నారు. అంతలో కలకలం. పెద్ద సంఖ్యలో ఆరెస్సెస్, బజరంగ్‌దళ్, వీహెచ్‌పి కార్యకర్తలు స్టేషన్‌లోకి ప్రవేశించారు. రైలు నుంచి దిగిన వారిని కొట్టడం ప్రారంభించారు. అసలే కొత్త ప్రాంతం. ఆపై ఊహించని పరిణామం. అంతా కకావికలమయ్యారు. కొడుతున్న వారిని అడ్డుకోలేక... వదిలిపెట్టమంటూ వేడుకున్నారు. చేతులు జోడించి నమస్కరించారు. కాసేపటికి... కొట్టే కార్యక్రమం ఆగింది. రైలు నుంచి దిగిన వారందరినీ సంఘ్ కార్యకర్తలు స్టేషన్‌లోనే ఒకచోట కూర్చోబెట్టారు. ఈ దృశ్యాలన్నీ 'ఈటీవీ' తన కెమెరాలో బంధించింది. అప్పటిదాకా కనిపించని అధికారులు స్పందించారు. రైల్లోంచి దిగినవారి గురించి ఆరాతీశారు. వారంతా అనంతపురం జిల్లా వాసులని తేలింది. ధర్మవరం, వెస్ట్ నర్సాపురం, కురుకుంత, ధర్మపురి, గుట్టకింద పల్లె గ్రామాల నుంచి వచ్చారు. వీరిని ఎమ్మాన్యుయేల్ బైబిల్ మిషన్ అనే క్రైస్తవ సంస్థ ప్రతినిధులు తమతో తీసుకొచ్చారు. కోటా నుంచి మూడు బస్సుల్లో వీరిని మిషన్ కార్యాలయానికి తీసుకెళ్ళేందుకు సంసిద్ధులవుతుండగా సంఘ్ కార్యకర్తలు అడ్డుకున్నారు. వీరిని మతమార్పిడి కోసమే ఆంధ్రప్రదేశ్ నుంచి తీసుకొచ్చారని సంఘ్ కార్యకర్తలు ఆరోపించారు. ఇమ్మాన్యుయేల్ బైబిల్ మిషన్ మాత్రం... బాధితులంతా తమ అతిధులని పేర్కొంది. వారు క్రైస్తవులేనని, అనంతపురంలోని బైబిల్ కాలేజి విద్యార్థులని తెలిపింది. వారికి ఆర్చ్‌బిషప్ చేత సర్టిఫికేట్లు ఇప్పించేందుకే ఇక్కడికి తీసుకొచ్చామని.. సంఘ్ కార్యకర్తలు అనవసరంగా జోక్యం చేసుకున్నారని పేర్కొంది. దీనిపై భీమ్‌గంజ్ నుంచి పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. వీరి వాదన మేరకు కేసు నమోదు చేసేందుకు పోలీసులు నిరాకరించారు. మిషన్ బలవంతపు మత మార్పిడులకు పాల్పడుతోందంటూ భాజాపా ఎమ్మెల్యే ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిషన్‌కు చెందిన ఐదుగురిపై 505/02, 505, 511 ఐపీసీ కింద ఓ కేసు నమోదైంది.

అసలేం జరిగింది? – అనంతపురం నుంచి వచ్చిన వారితో 'ఈటీవి' ప్రతినిధి మాట్లాడారు. వారు, స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బాధితులు ఎక్కువ మంది నిరుద్యోగులు. వారిని మతమార్పిడి కోసమే కోటాకు తీసుకొచ్చారని దాదాపు స్పష్టమవుతోంది. అందరినీ మిషన్‌కు చెందిన థామస్ శామ్యూల్ అనే వ్యక్తి రాజస్థాన్‌కు తీసుకొచ్చారు. మతమార్పిడి తర్వాత ప్రతి ఒక్కరికీ రైల్వే చార్జీలు, రూ. 250, ఒక సైకిల్ ఇస్తామని తెలిపారు. సంఘ్ కార్యకర్తల జోక్యంతో విషయం బయటికి వచ్చి వివాదంగా మారింది. ఫాదర్ ఇమ్మాన్యుయేల్, ఆయన అనుయాయులు మాత్రం 'అనంతపురం వాసులకు బాప్తీస్మం ఇచ్చి బైబిల్ పఠనంలో శిక్షణ ఇచ్చేదాకా వదిలిపెట్ట బోమని గట్టిగా చెప్పారు. మతం మార్చకముందే వారిని క్రైస్తవులను చేయడం సరైనపద్ధతి కాదని సంఘ్ కార్యకర్తలు ధ్వజమెత్తారు. వీరిలా వాదులాడుతుండగా.. మేం హిందువులం. మతం మారాలన్న ఉద్దేశ్యం మాకులేదు. రాజస్థాన్ చూపిస్తామంటే వచ్చాం. మూడురోజులుగా తిండి తిప్పలు లేవు. చేతిలో డబ్బులూ

లేవు. ఎలాగోలా ధర్మవరం పంపండి. మాకే దేవుడూ వద్దు అని బాధితులు మొరపెట్టుకున్నారు. కొందరు మాత్రం తాము బైబిల్ అధ్యయానికే వచ్చామని ఇందులో ఎవరి బలవంతము లేదని తెలిపారు. వీరందరినీ మరో రైలులో స్వస్థలానికి పంపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తంమ్మీద ఈ వ్యవహారం రాజస్థాన్‌లో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది.

మిషన్‌పై విచారణకు ఆదేశం - (జైపూర్) : మతమార్పిడుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్మాన్యుయేల్ బైబిల్ మిషన్‌పై రాజస్థాన్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మదన్ దిరావర్ నలుగురు సీనియర్ అధికారులతో కూడిన బృందాన్ని కోటాకు పంపారు. విచారణ ఆదివారమే మొదలవుతుందని, నిజానిజాలను బట్టి మిషన్‌పై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

**16.** వారు మతమార్పిడి కొరకు తీసుకొనిరాబడియుంటే - వచ్చినవారు, వారిని తెచ్చినవారు, వారిని రప్పించినవారు అందరూ బోగస్ క్రైస్తవులే! వారిని సంఘ్ పరివార్ సభ్యులు అటకాయించడము, ప్రభుత్వానికి అప్పగించడము వరకు బాగా ఉంది.

**17.** వారిని కొట్టడమనేది బాగులేదు. వారికి భోజనము పెట్టి, బుద్ధి చెప్పి, మందలించి ఉంటే హిందూ మతము యొక్క ఔదార్యం పెరిగి ఉండెడిదని నా భావము.

**18.** అతిథి దేవోభవ అనే సంస్కృతి, సంస్కారము, ధర్మము కలిగినది హిందూమతము. పరాయి రాష్ట్రానికి మూడు రోజుల ప్రయాణము చేసి అలసిపోయి, రైలుదిగిన వాళ్ళను పట్టుకొని కొట్టడమనేది అనాగరిక, ఆటవిక చర్య, ఆ పని మతము పేరిట చేసి హిందూ మతానికి కళంకము తేవడాన్ని నేను అభ్యంతర పడుచున్నాను.

**19.** ఆంధ్ర నుండి రాజస్థాన్‌కు మతమార్పిడి కొరకు వచ్చినవారు ఏ కొద్దిపాటి డబ్బులకో ఆశపడి వచ్చి ఉంటారు. వారు నిరుద్యోగులు, నిరుపేదవారు కాబట్టి, ఆ 200రూ॥లకు కక్కుర్తిపడి వచ్చారు. కొద్దో గొప్పో ఉన్నవాడైతే రాడు కదా! వీరు చేసింది నేరమే అనుకుంటే ఇండియాలో జరిగే నేరాల స్థాయితో పోల్చుకుంటే ఇది ఏపాటి నేరము?

**20.** ఇచ్చేవాడికి పుచ్చుకొనేవాడికి మధ్య నడచిన డబ్బు ఇండియా దేశపు బొక్కసములోనిది కాదు. హిందూ ఆలయాల హుండీలోనిది కాదు. బహుశా విదేశీయులెవరైనా ఇచ్చియుంటారేమో! ఈ వ్యవహారములో హిందూ మతానికి గాని, ఇండియా ప్రభుత్వానికి గాని ఎవరికీ ఏ నష్టము లేదు.

**21**. హిందువులు మరొక మతములోనికి వెళ్తున్నారని బాధ గదా! అంటారేమో!! 200రూ.లు ఇస్తానంటే మతము మారేవాడు - మన మతములో ఉంటే లాభమేమిటి? అలాంటి నీతి తక్కువవాడు వెళ్ళిపోతే నష్టమేమిటి? రేపు మరొకడొచ్చి 300రూ.లు ఇస్తానంటే అందులోకి వెళ్ళడని గ్యారెంటి ఏమిటి?

**22**. సంఘ పరివార్ పెద్దలకు, సభ్యులకు నా మనవి ఏమిటంటే - మీరు చదువు, సంస్కారము, స్థితి, గతి గలవారు. మీకు దేవుడిచ్చిన శక్తి సామర్థ్యాలను, తెలివి తేటలను - పరమత ద్వేషం కొరకు వ్యర్ధ పరచకండి.

**23.** వైట్‌కాలర్ నేరాలు మన దేశములో ఎన్నో జరుగు చున్నవి. వారి మోసాలకు ఎందరో అభాగ్యులు బలై పోతున్నారు. ఆదాయమునకు మించి ఆస్తులు గడించారని ఎందరో పట్టుబడుతున్నారు.

**24.** అన్నీ ఉన్నవాడు కూడా ఇంకా సంపాదించాలని ఎన్నో అక్రమ మార్గాలు వెదుకుచున్నాడు.

**25.** ఒకసారి ఒకపెద్ద కాంట్రాక్టర్ - తన రెండేళ్ళ కొడుకుని ఒక డాక్టర్ దగ్గరకు తీసుకొని వచ్చి - డాక్టరుగారు! నా కొడుకు పెద్ద సైజు రూపాయి కాసు మింగాడండి! త్వరగా కక్కించండి! అన్నాడట కంగారు పడుతూ. ఒక్క రూపాయి మింగినందుకు నీ కొడుక్కి ఏమౌదులే అన్నాడట డాక్టరుగారు తాపీగా - ఏంటండి అలాగంటున్నారు అని అడిగాడు కాంట్రాక్టర్. అప్పుడు డాక్టరుగారు ఏమన్నారంటే - కోట్లు మింగుతున్నా నీకు ఏమీ అవలేదు గదా! ఒక్క రూపాయి మింగినందుకు నీ కొడుక్కి ఏమీ అవదు లేవయ్యా అన్నాడట తాపీగా.

**26.** సమాజములో డబ్బు కోసము అడ్డమైన గడ్డంతా గొప్ప

గొప్ప వాళ్ళు తింటుంటే – వాళ్ళందర్నీ వదిలేసి, దిక్కుమాలిన వాళ్ళు గతిలేక మతము వంకన, వందకో, రెండొందలకో ఆశపడితే వాళ్ళు చేసింది పెద్ద ఘోరమైన నేరమన్నట్లు వాళ్ళను పట్టుకొని రక్తాలు కారేలా కొట్టడములో ఎంతనీతి, ఎంత భక్తి ఉన్నదో – కాస్త ఆలోచించే శక్తి గలవారందరూ ఆలోచించాలి!

**27.** "భక్తి – భగవంతుడు" అనే స్కేలుతో ఈ విషయమును నేను కొలవడం లేదు. మానవతా కోణముతో కొలుస్తున్నాను.

**28.** హిందువుల క్షేమము కోరడము, హిందూ మతాన్ని పరిరక్షించుకోవడము మంచిదేగాని, నీతి న్యాయం తప్పకూడదు గదా?

**29.** యేసుప్రభువు – యూదా మత పెద్దలతో ఏమన్నారంటే "మీరు దోమ పడకుండ వడగట్టుతారు గాని, ఒంటెలను దిగమింగుతారు" అన్నారు. మత్తయి 23:24

**30.** మన దేశములో మతాధిపత్యము కూడా అలాగే ఉంది. ప్రజలను పాలించే ప్రభుత్వానికే డబ్బు చాలక, ప్రజలచేత సారాయి త్రాగించి, డబ్బు సంపాదించుకోవాలని చూస్తున్నారు. ఎన్ని కుటుంబాలు పాడైనా వారికి అనవసరం.

**31.** "పొగత్రాగుట ఆరోగ్యానికి హానికరము. ఇది చట్టబద్ధమైన హెచ్చరిక" అని సిగిరెట్ అడ్వర్టయిజ్‌మెంట్ పైన రాస్తున్నారు. పొగత్రాగుట ఆరోగ్యానికి హానికరమని తెలిసినపుడు పొగాకును ఎందుకు పండించాలి? దాని ఉత్పత్తులను ఎందుకు అమ్మాలి? ఇదంతా ఏమి నీతి?

**32.** బైబిలు గ్రంథములో – "దేవా! మా నీతి మురికి గుడ్డల వలెయున్నది" అని వ్రాయబడియున్నది. (యెషయా 64:6)

హిందూ సమాజాన్ని, సంస్కారాన్ని పాడుచేస్తుంది. ఇతర మతవిశ్వాసులు కాదు. త్రాగుడు, జూదము, సినిమాలు, వ్యభిచారము, లంచగొండితనము మొదలగున వెన్నో ఉన్నాయి. వాటి నిర్మూలనపైన దృష్టి సారించకుండా – కేవలం మతము కోసమే ఊగిపోవడం వలన – సమాజమునకు ఏమి మేలు?

**33.** మతపరంగానైనా – ఏ పరంగానైనా – మనము ఒక నేరాన్ని కనుగొంటే చట్టానికే అప్పగించాలి. చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకొని మేము హిందూధర్మాన్ని పరిరక్షించే వాళ్ళము – అంటే ఏమీ బాగులేదు గదా!

**34.** తమపై జరుగుచున్న దాడుల విషయమై క్రైస్తవుల ఆందోళన :

మాపై హింసాకాండను అరికట్టండి (ప్రధానికి క్రైస్తవుల వినతి) – న్యూఢిల్లీ, అక్టోబరు13 : క్రైస్తవులపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలను అదుపు చేసేందుకు తక్షణం చర్యలు చేపట్టాల్సిందిగా ప్రధాని వాజ్‌పేయ్‌కి పలు క్రైస్తవ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. పోప్ జాన్‌పాల్ –2 భారత పర్యటన సందర్భంగా ఆందోళనలు చేపడతామంటూ సంఘ్ పరివార్‌లోని పలు సంస్థలు ప్రకటించిన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరాయి. మరోసారి ప్రధాని పదవిని చేపట్టినందుకు వాజ్‌పేయ్‌ని అభినందిస్తూ క్రైస్తవ సంస్థలు బుధవారం ఇక్కడొక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. శాంతి భద్రతలు, లౌకికవాదంపై ఎన్‌డిఎ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రధాని కృషి చేస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశాయి. హిందూత్వమును తాను విడనాడలేదని, ఎన్‌డిఎ ప్రభుత్వ కాలపరిమితి ముగిసే వరకు వాయిదా మాత్రమే వేశామని బీజెపి సీనియర్ మంత్రులు కొందరు ప్రకటించడం తమకెంతో ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నాయి. (14–10–1999, ఈనాడు)

**35.** అందుచేత మత పరిరక్షణ – మతమార్పిడి నేరమంటూ ఇతరులను బాధించడం కాదుగాని, మత పరిరక్షణ అంటే మతంలోని వారిలో సద్భక్తిని పెంచుటకు దోహదము చేయగల కార్యక్రమాలను ప్రోత్సహించాలి.

**36**. మన దేశములో మత సంబంధమైన ఈ గందర గోళమంత చూస్తున్నపుడు – నాకొక సంకల్పం కల్గింది.

సత్యము, సాధ్యమైనంత వరకు భారతదేశానికి అందించాలనే ఆ సంకల్పం.

క్రైస్తవ సంఘము చేసేది దేవుని సేవా? లేక మతమార్పిడా? యేసుప్రభువు సందేశము ఇండియా దేశానికి మేలా? కీడా? మతమంటే ఏమిటి? మతమార్పిడి అనేదొకటి ఉందా? ఇది నిజమా? అపోహ? మొదలగు సమస్యలను చర్చించాలని నాకు సంకల్పము కలిగినది. అందువలన ఈ పుస్తక రచనకు పూనుకున్నాను.

## 2. మతమార్పిడి – వాస్తవమా? కల్పితమా?

మానవులు మాటలాడే మాటలు నాలుగు రకాలు :

1. ఉన్నది ఉన్నట్లు మాటలాడుట – సత్యము
2. ఉన్నది లేనట్లు మాటాలడుట – అబద్ధము
3. లేనిది ఉన్నట్లు మాటలాడుట – మోసము
4. ఉన్నది, లేనిది కలిపి మాటలాడుట – కల్పితము

ఈ నాలుగు విధానములలో "మతమార్పిడి" అనే అంశము మూడవకోవకు చెందినది. అనగా – లేనిది ఉన్నట్లు మాటలాడుట. "హిందూమతము" అనేది ఒక మతము కాదు. అదొక ధర్మము. క్రైస్తవ మతమనేది ఒక మతము కాదు. అది యేసుప్రభువు చూపించిన మార్గము.

హిందూ మతము ఒక మతము కాదనుటకు ఋజువులు :

**1.** హిందువులకు వేదాలు ప్రామాణిక గ్రంధాలు. అందులో "హిందూమతము" అనే పదములేదు.

**2.** "హిందూత్వం" ఒక జీవన విధానమే తప్ప – మతము కాదని ఆరెస్సెస్ అధినేత కె. సుదర్శన్‌గారు చెప్పారు. 7-4-02 ఈనాడు పేపరు వార్త చదవండి.

భారతీయులంతా హిందువులే : సుదర్శన్

లక్నో, ఏప్రిల్, 6 : భారత పౌరులంతా హిందువులేనని, ఆరెస్సెస్ అధినేత కె.సుదర్శన్ వ్యాఖ్యానించారు. హిందూత్వం ఒక జీవన విధానమే తప్ప మతం కాదని ఆయన ఉద్ఘాటించారు. బ్రిటిష్ పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాలకోసం హిందూత్వానికి తప్పుడు భాష్యం చెప్పారని, దాన్ని మతంగా పేర్కొన్నారని తెలిపారు. "ఫ్రాన్స్‌లో నివసిస్తున్నవారిని ఫ్రెంచ్ వారంటాం. రష్యా పౌరులను రష్యన్లంటాం. హిందుస్తాన్‌లో నివశించేవారని హిందువులనాలి" అని వ్యాఖ్యానించారు.

**3.** "హిందుత్వము" ఒక మతము కాదని సుప్రీంకోర్టు చెప్పింది. మరియు శ్రీ ఎల్.కె.అద్వాని చెప్పారు. ఈ క్రింది పేపరు చదవండి. ఈనాడు 3-11-02

'హిందూత్వకు వక్రభాష్యం' – అద్వానీ ఆవేదన

న్యూఢిల్లీ, నవంబరు 2 : 'ధర్మ హిందూత్వ భావనలకు 'మతం', హిందూమతం అన్న వక్రభాష్యాలు చెబుతున్నారని ఉపప్రధాని అద్వాని అన్నారు. నిజానికి జీవన మార్గాలని పేర్కొన్నారు. జార్ఖండ్ గవర్నరు రామా జోయిస్ రచించిన 'ధర్మః విశ్వ సదాచార సంహిత' అన్న పుస్తకాన్ని అద్వాని శనివారం రాత్రి ఇక్కడ విడదల చేశారు. ధర్మను ఆంగ్లంలో షరెలిజియన్ (మతం) అన్న అర్ధం చెప్పడం వల్ల ఆ భావనకు తప్పుడు అర్ధం వస్తోందని ఉపప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వక్రభాష్యాలను సరిదిద్దాల్సి ఉందన్నారు. 'హిందూత్వ' మతంకాదీ... జీవన మార్గమని సుప్రీంకోర్టు సరైన నిర్వచనం ఇచ్చిందని, ఇదెంతో సంతోషదాయకమని చెప్పారు. భారతదేశంలో అనాది నుంచి ధర్మశాస్త్రం, న్యాయవ్యవస్థ' 'ధర్మ'లో సమ్మిళితమై ఉన్నాయి. ఈ 'ధర్మ' సమాజంలోని అన్ని వర్గాలకూ వర్తిస్తుంది" అని తెలిపారు. భారత్ సెక్యులర్ దేశం కాబట్టి ఆకాశవాణిలో 'భక్తి సంగీతం' కార్యక్రమం ప్రసారాన్ని నిలుపుచేయాలని కొందరు ఎంపిలు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు విజ్ఞప్తి చేశారని, ఆకాశవాణిలో తాను వినే కార్యక్రమం ఇదొక్కటేనని, దీనిని కూడా వినొద్దంటారా అని ఆయన వారిని ఎదురు ప్రశ్నించారని అద్వాని చెప్పారు. ఈ పాటలు మతసంబంధమైనవి కానేకావన్నారు. మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ మాట్లాడుతూ... 'ధర్మ' అనే భావనకు బోలెడు అర్ధాలున్నాయని తెలిపారు. ధర్మ పరాయణత్వం, ధర్మం, దాతృత్వం, న్యాయం, సమత్వం, నైతకత ఇత్యాది అర్ధాలున్నాయన్నారు. సెక్యులరిజం 'ధర్మ'లో భాగమని రచయిత రామా జోయిస్ స్పష్టంచేశారు. సెక్యులరిజం భావనకూ 'ధర్మ–నిరపేక్ష' అన్న తప్పుడు అర్ధం చెబుతున్నారని వాపోయారు.

**4.** హిందువుడని పిలువబడుటయే తనకు ఇష్టంలేదని వివేకానంద స్వామి అన్నారు. హిందువు అనే పదములు గూర్చి వివేకానంద స్వామి ఇలా అన్నారు.

'సింధూ నదికి ఆవలి ఒడ్డున నివసించేవారు అని ఈ మాటకు అర్ధము 'సింధూ అనే సంస్కృత పదాన్ని పాడుచేసి పారసీకులు 'హిందూ'గా మార్చారు. కాబట్టి మాట కేవలము హిందువులకే కాక,భారతదేశములో నివశించే మహమ్మదీయులు, క్రైస్తవులు, జైనులు మొదలైన అన్ని మతాల వారికి చెల్లుతుంది. కాబట్టి హిందువు అనే పదాన్ని నేను వాడను. (హిందూమతము 92వ పేజి)

## 14వ పేజి తరువాయిభాగం

పడ్డాడా? లేక బయట కురుస్తున్న మంచు వలన శరీరం అతనితో సహకరించలేదా? అనుకుంటూ మరలా – నాకు వయస్సు పెరిగే కొలది బుద్ధిమాన్యం వస్తుంది. లేకుంటే యేసుప్రభువు నా ఇంటికి వస్తాడని నేను ఎలా అనుకున్నాను అనుకొని ఇలా అనుకొంటూ కిటికీ వద్ద నిలుచున్న స్టెపెంటా వైపు చూచి – పాపం చాలా వృద్ధుడు. చలికి వణుకు తున్నాడు. లోనికి పిలిచి కొంచెం టీ ఇస్తాను అనుకొని కిటికి మీద వ్రేలితో కొట్టాడు స్టెపెంటా తన కోటుమీద టోపీ మీద పడిన మంచును తుడుస్తూ మార్టిన్ వైపు చూచాడు. మార్టిన్ అతనిని లోనికి పిలిచి కొంచెం టీ పోసి అతనికిచ్చి, తనుకూడా కొంచెం టీ పోసుకొని కూర్చున్నాడు.

టీ త్రాగుతూ – నా ఎముకలు ఈ చలికి కొంగర్లు పోయాయి అని దేవుడు నిన్ను దీవించు గాక అన్నాడు. స్టెపెంటా టీ త్రాగి గ్లాసువైపు చూస్తున్నాడు. మార్టిన్ మరియొక్క కప్పు టీ అతనికి పోశాడు. అదీ త్రాగాడు. మార్టిన్ లేచి ఇంకొక కప్పు టీ పోశాడు. ఇప్పటికి స్టెపెంటా చలి తగ్గింది. వణుకు ఆగింది. నీవు ఎవరైనా వస్తారని ఎదురుచూస్తున్నావా? అని మార్టిన్‌ని అడిగాడు.

నేను అలా కనిపిస్తున్నానా? అని, నేను నీకు చెప్పడానికి సిగ్గుగా అనిపిస్తుంది. కాని రాత్రి నేను ఓ స్వరము విన్నట్లుగా అనిపించింది. అది కలో నిజమో తెలియదు కాని యేసుప్రభువు నా ఇంటికి వస్తున్నట్లుగా వినిపించింది. రాత్రి నేను ఆయన సువార్త చదువుతున్నాను. ఆయన ఈ లోకంలో నడిచాడు. మాట్లాడాడు. ఆయన మన కోసం ఎన్ని కష్టాలు పడ్డాడో నీ వెరుగుదువా? అన్నాడు.

నేను చదువు లేనివాడ్ని అయినా యేసును గురించి విన్నాను అన్నాడు స్టెపెంటా.

యేసును ఓ పరిసయ్యుడు తన ఇంటికి ఆహ్వానించాడు. కాని ఆయనకు సరిపోయే గౌరవం ఇవ్వలేదని చదివాను. ఒకవేళ యేసు నా ఇంటికి వస్తే నేనెలా ఆయనను గౌరవిస్తాను అనుకుంటూ నిద్రపోయాను. రేపు నేను నీ ఇంటికి వస్తాను అనే స్వరము విని నేను నిజంగా ఆయన కొరకు ఉదయం నుండి కనిపెడుతున్నాను అన్నాడు మార్టిన్.

స్టెపెంటా తల ఊపి – నిజమే అన్నాడు.

ఆయన నిజంగా ఈ భూమి మీద నడిచాడు. ఆయన సామాన్య మానవుడుగా సామాన్యులతో కలిసి తిరిగాడు. కష్టించి పనిచేసే వారిని తన శిష్యులుగా స్వీకరించాడు. తనకు తానుగా హెచ్చించుకొనువాడు తగ్గించబడును. తనకు తాను తగ్గించుకొనువాడు హెచ్చించ బడును అని అన్నాడు. అందరికంటే ముందుగా ఉండాలనుకునేవాడు అందరికి పరిచారకుడిగా ఉండాలి అన్నాడు. తగ్గించబడినవాడు. ఆకలిగొనినవారు, బీదలు ధన్యులు అని అన్నాడు మార్టిన్.

స్టెపెంటా అలా కూర్చునే కండ్ల వెంబడి నీరు కారుస్తు లేచి నిలబడి ఇక నేను వెళ్తాను. ప్రభువు నిన్ను దీవించునుగాక. నీవు నా శరీరానికి మనసుకు కూడా ఆహారం ఇచ్చావు అన్నాడు.

మరలా మీ కిష్టమైనపుడు రండి అన్నాడు మార్టిన్. స్టెపెంటా వెళ్ళిపోయిన తర్వాత మార్టిన్ సామాను సర్ది వెళ్ళి కిటికి ప్రక్కన కూర్చుని తన పనిలో మునిగిపోయి యేసు ప్రభువు రాకకొరకు కిటికి వైపు మాటిమాటికి చూస్తున్నాడు. అతని మనస్సంతా సువార్తలలోని యేసు మాటలతో నిండివున్నది.

సైనికులు గుఱ్ఱాల మీద వెళ్ళారు. తర్వాత కొందరు సైనికులు మంచి బూట్లు వేసుకొని మార్చి చేస్తూ వెళ్ళారు. ఆపిల్ కాయలు అమ్మే అతను అరుస్తూ అమ్ముకుంటూ వెళ్ళాడు. తర్వాత ఓ నడికారు స్త్రీ కిటికి ప్రక్కగా నిలుచుండి ఉండడం చూచాడు. ఆమె ఒక చేత్తో చిన్న బిడ్డను రొమ్ముకు ఆనించుకున్నది. నిలువలేక, వీపు గోడకు ఆనంచి జారిపోతున్న పసిబిడ్డను ఒక చేత్తో పైకి ఎత్తాలని ప్రయత్నిస్తుంది కాని ఆమెకు అందుకు శక్తి చాలలేదు. ఆమె వేసుకున్న దుస్తులు ఈ మంచుకు ఆమెను కాపాడలేవు. మార్టిన్ లేచి తలుపు తీసి బయటకు వచ్చాడు. అమ్మా అమ్మాయి! ఇటు చూడు అన్నాడు. ఆ అమ్మాయి మార్టిన్ వైపు చూచింది. అమ్మా అక్కడ చలిలో నీవు నీ చిన్న పాపను చలికి కప్పలేవు. లోపలికి రా అన్నాడు. ఆ అమ్మాయి ముక్కు మీదకు జారిన కండ్లద్దాలు పెట్టుకొని చేతిలో దుప్పటి లాంటిది పట్టుకొని పలకరించిన మార్టిన్‌ను చూసి ఆశ్చర్యపోయి తులుపువద్దకు వచ్చింది. లోనికి వచ్చిన తర్వాత ఆ మంచము మీద కూర్చోమ్మా అన్నాడు. అమ్మా

ఆ మంట దగ్గర చలికాచుకో బిడ్డకు పాలివ్వు అన్నాడు. అయ్యా ఉదయం నుండి నేనేమీ తినలేదు. అందువలన నా దగ్గర బిడ్డకు పాలులేవు అంటూ బిడ్డను తన రొమ్ముకు ఆనించుకున్నది. అప్పుడు మార్టిన్ యేసుకొరకు వండుతున్న సూపు కొంచెం రొట్టె ఆమెకు ఇచ్చాడు. అమ్మ ఇవి తిను, బిడ్డను నేను చూస్తాను. నాకు కూడా ఇంత పిల్లలు ఉండిరి. అంటూ ఆ బిడ్డ దగ్గర కూర్చున్నాడు. ఆమె బల్ల దగ్గర కూర్చుని రొట్టె తింటూ ఉంటే మార్టిన్ మంచం మీద పండుకున్న పిల్లతో మాట్లాడుతూ తన వ్రేలితో బిడ్డను తడుముతూ ఉంటే బిడ్డ ఏడుపు ఆపింది. తర్వాత మార్టిన్ ఆ నెలల బిడ్డతో మాట్లాడుతుంటే ఆ బిడ్డ నవ్వింది. ఆమె తినడం ముగించి నేను ఓ సైనికుడి భార్యను. ఎనిమిది నెలల క్రితం ఆయనను ఎక్కడికో పంపించారు. అప్పటినుండి ఆయన సంగతి నాకేమి తెలియదు. మూడునెలలు ఒక ఇంట్లో పనిచేశాను. ఈ బిడ్డపుట్టిన తర్వాత వారు నన్ను పనిలో ఉంచలేదు.

కొంతకాలము నాకున్న వస్తువులన్ని అమ్ము కుంటూ జీవించాను. నేనెక్కడికైనా పనికి వెళ్తే చాలా బలహీనంగా ఉన్నానని పని ఇవ్వడం లేదు. మా ఊరి నుండి వచ్చిన ఒకామె పని చూపిస్తాను రమ్మన్నది. వెళ్ళాను. కాని ఓ వారం ఆగి మళ్ళీ రమ్మన్నది మా అద్దె ఇంటి యజమాని అద్దె లేకుండా ఇంట్లో ఉండమన్నాడు. ఇప్పుడు బిడ్డ ఆకలికి అల్లాడుతున్నాడు.

నీకు ఇంకా చలి నుండి తప్పించే గుడ్డలు ఏమీ లేవా? అన్నాడు. నాకు ఆ గుడ్డలు ఎలా వస్తాయి? చలికి తప్పించే పరదా ఆరు పెన్నిలకు కుదువపెట్టాను అన్నది. మార్టిన్ లేచి గోడకు తగిలించి ఉన్న చలి టోపిని తీసి ఆమెకు ఇస్తూ ఇది చాలా పాతదే. అయినా పని గడుపుతుంది అని ఆమెకు ఇచ్చాడు. తర్వాత మంచం మీద దుప్పటి క్రింద నుండి ఆరు పెన్నిలు తీసి ఆమె చేతికిస్తూ ఈ డబ్బు తీసుకొని నువ్వు కుదువపెట్టిన చలికోటు విడిపించుకో అన్నాడు. ఆ డబ్బులు చేతిలోనికి తీసుకొనిన ఆ అమ్మాయి ఏడుస్తూ దేవుడు నిన్ను దీవించునుగాక, నన్ను నీ గది కిటికి వద్దకు ఆయనే పంపియుంటారు. లేకుంటే ఈ పాటికి నా బిడ్డ ఈ చలికి గడ్డకట్టిపోయేది. నేను బయలుదేరినపుడు ఇంత చలిలేదు. కాని ఇప్పుడు ఈ చలి ఎముకలను కొరికివేస్తుంది అన్నది. ఖచ్చితంగా ఆ యేసయ్యే నిన్ను కిటికీలో నుండి నన్ను చూసేటట్లుగా చేశాడు అన్నది.

మార్టిన్ నవ్వాడు. ఇది నిజమే. యేసయ్యే నన్ను నీ వైపు చూచేటట్లు చేశాడు అని చెప్పి రాత్రి తను నిద్రలో వినిన మాటలు ఆమెతో చెబుతూ రాత్రి దేవుడు నన్ను దర్శిస్తాను అని చెప్పాడు అని అన్నాడు. ఆ స్త్రీ లేచి నిలుచుని మార్టిన్ ఇచ్చిన గుడ్డ తనకు బిడ్డకు కలిపి చుట్టుకుని అయ్యా వెళ్ళివస్తాను అన్నది. ఆమె కొరకు తలుపుతీసి ఆమె వెళ్ళిన తర్వాత తలుపు మూసి సామాను సర్ది మరలా కిటికి వద్ద కూర్చుని చెప్పులు కుట్టసాగాడు. అయితే యేసుకొరకు ఎదురుచూస్తూ కిటికి వైపు చూస్తూ ఉన్నాడు. మధ్యమధ్యలో జనం కిటికి ప్రక్కగా అటు ఇటు కొందరి తెలిసినవారు, కొందరు తెలియనివారు.

తర్వాత ఓ ముసలామె తలమీద బుట్టలో నాలుగు ఆపిల్ కాయలు ఉన్నాయి. భుజము మీద కఱ్ఱముక్కలు గోనె సంచిలో వేసుకొన్నది. ఆమె గుడ్డలు చినిగిపోయాయి. తన శరీరమంతా కప్పలేవు. వేసుకున్న బూట్లు చాలాపాతవి. అరిగిపోయినవి. అక్కడ నిలుచుండి గంప ఓ దిమ్మెమీద పెట్టి తను ఏరుకున్న చెక్క ముక్కలు సంచిలో సరిగా పోసుకొని ఓ భుజము మీద పెట్టుకొంటుంటే 12 సంవత్సరాల బాలుడు అటుగా వెళ్తూ బుట్టలో ఉన్న యాపిల్‌కాయను తీసుకొని పరుగెత్తబోయాడు. కాని ఆ ముసలామె చెయ్యిచాపి ఆ పిల్లవాడి చొక్కా పట్టుకున్నది. ఆ పిల్లవాడు తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా ఆమె వదలలేదు. పెద్దగా ఆ పిల్లవాడ్ని తిడుతూ కొట్టబోయింది. ఇక ఆమెకు దొరికిపోయానని గ్రహించి ఆ పిల్లవాడు ఆమెతో వాదనకు దిగాడు. ఇదంతా చూసిన మార్టిన్ లేచి తలుపు తీసుకొని తన చేతిలోని సూదిని ప్రక్కన చెప్పుకు గుచ్చి గబగబ బయటకు వస్తు మెట్లవద్ద తూలి పడబో యాడు. అతని కండ్ల అద్దాలు మెట్లమీద పడిపోయాయి. అయినా లెక్క చెయ్యకుండా ఆ స్త్రీ వద్దకు వచ్చేటప్పటికి ఆమె ఆ పిల్లవాడి తలమీద టోపీ నెట్టివేసి వాని తలవెంట్రుకలు గట్టిగా పట్టుకున్నది. నేను నీ కాయ తీసుకోలేదు. నన్నెందుకు కొడుతున్నావు? అని ఆ పిల్లవాడు

అరుస్తున్నాడు. మార్టిన్ వారిద్దరిని విడదీసి వాడ్ని పోనివ్వు, వాడ్ని దేవునిపేర క్షమించు అన్నాడు. వీడు మరలా ఇటువంటి పని చెయ్యకుండా వీడ్ని శిక్షించి పోలీసులకు అప్పజెపుతాను అన్నది. ఆమె రొప్పుతూ వాడ్ని పోనియ్యమ్మ చిన్నపిల్లవాడు. దేవుని పేరు మీద వాడ్ని క్షమించు అంటే ఆమె వాడ్ని వదిలింది. మార్టిన్ వాడిని పట్టుకొని అమ్మకి క్షమాపణ చెప్పు. మరలా ఇటువంటి పనులు చెయ్యకు అన్నాడు. ఆ పిల్లవాడు ఏడుస్తూ క్షమాపణ అడిగాడు. మంచిది. ఇదిగో ఆపిల్‌కాయ అని ఆమె బుట్టలోనుండి కాయ తీసి ఆ పిల్లవానికిచ్చి అమ్మా! ఈ పండుకు డబ్బులు నేనిస్తాను అన్నాడు.

వీన్ని ఇలా వదలకూడదయ్యా! వాడు చేసిన పనికి కొరడాతో కొడితే కాని మరలా ఇటువంటి పనిచెయ్యకుండా ఉండడు అన్నది. అయ్యో అమ్మా! వాడు చేసిన పనికి వాడ్ని కొరడాతో కొడితే మనం చేసిన పాపాలకు మనం ఎన్ని దెబ్బలు తినాలి అన్నాడు మార్టిన్. ఆమె మౌనంగా నిలుచున్నది. ఒక రాజుకి ఒకడు పదివేలు చెల్లించవలసి యున్నది. అయితే తనకు రాజును బ్రతిమాలుకున్నందున అతని అప్పు క్షమించాడు. కాని ఇతను తనకు నూరు రూపాయలు బాకీ ఉన్నవాని దగ్గరకు పోయి నా డబ్బు చెల్లించు అని అతని మెడపట్టుకొని చెరసాలలో వేయించాడు. రాజు ఆ సంగతి తెలిసి తప్పుచేసినవాడిని కఠినంగా శిక్షించాడు.

దేవుడు మన తప్పులు క్షమించాడు. కనుక మనం కూడా ఇతరులను క్షమించాలి అన్నాడు. ఆ స్త్రీ తల ఊపుతూ బుట్టను తలమీద పెట్టుకుంటూ నిజమే కాని ఈ తరం పిల్లలు బొత్తిగా చెడిపోతున్నారు అన్నది. నిజమే పెద్దవారే వారికి మంచి దారి చూపించాలి అన్నాడు. అదేనయ్యా నేను చెప్పేది. నాకు తొమ్మిదిమంది పిల్లలు కానీ ఒక్క కుమార్తె మిగిలింది. తర్వాత ఆమె కథ చెప్పడం మొదలుపెట్టింది. కుమార్తెకు పెండ్లి చేశాను. మనుమలు ఉన్నారు. వారికోసమే నేను కష్టపడుతున్నాను. ఆ పిల్లలంటే నాకు చాలా ప్రేమ. ఆఖరిది ఆనీ నన్ను ఎప్పుడు వదల కుండా ఉంటుంది అని చెప్పేటప్పటికి ఆమె చాలా మెత్తబడి పోయింది. తన కట్టెల సంచి తలమీద పెట్టుకోవడానికి కదిలింది. కాని ఆ పిల్లవాడు గబుక్కున ముందుకు వచ్చి అమ్మా! నేను కూడా ఇటే వెళ్తున్నాను. ఆ మూట నాతలమీద పెట్టు అన్నాడు. ఆమె తలఊపి ఆ మూట ఆ పిల్లవాని తలమీద పెట్టింది. ఇద్దరూ కలిసి అటుగా బయలుదేరి పోయారు. వారిద్దరు అలా మాట్లాడుకుంటూ వెళ్తుంటే మార్టిన్ వారిద్దరిని చూస్తూ ఇంటిలోనికి వెళ్ళ బయలు దేరాడు. తన కళ్ళద్దాలు పగిలిపోకుండ మెట్లమీద ఉన్నవి తీసుకొని లోనికి వచ్చి పనిచేయసాగాడు. చీకటి పడుతుంది అని గ్రహించి లేచి దీపము ముట్టించాడు. కూర్చుని క్రొత్తనిబంధన చదవాలని నిన్న చదవటం ఆపినచోట తెరిచాడు. కాని మరియొక్క చోట తెరుచుకున్నది. వెంటనే రాత్రి జరిగిన సంగతులు జ్ఞాపకమునకు వచ్చాయి. రాత్రి కల. ఇంతలో తన ఇంట్లో మనుష్యులు నడుస్తున్న అలికిడి వినబడింది. మార్టిన్ తల త్రిప్పిచూశాడు. ఎవరూ కనిపించలేదు. కాని ఆమూల చీకట్లో కొందరు నిలుచున్నట్లు అనిపించింది.

అక్కడ ఏమిటి? అని, అక్కడ ఎవరు? అన్నాడు మార్టిన్.

మార్టిన్, మార్టిన్! నన్నెరుగవా? అనే స్వరము వినవచ్చింది. తర్వాత స్టెపెంటా, ఆ చీకట్లో నుండి వచ్చి నవ్వుతూ మాయమయ్యాడు. తర్వాత ఇది నేనే అని పసిబిడ్డతో ఉన్న ఆ యవ్వనస్త్రీ చీకటిలోనుండి బయటకు వచ్చి మాయమైపోయింది. మరలా ఇదే నేను అని ఆ వృద్ధ స్త్రీ ఆ బాలుడు చీకట్లో నుంచి బయటకు వచ్చి మాయమై పోయారు. ఇప్పుడు మార్టిన్ హృదయం సంతోషంతో నిండిపోయింది. మార్టిన్ కండ్ల అద్దాలు తీసి పెట్టుకొని క్రొత్త నిబంధన తెరిచాడు. అక్కడ నేను ఆకలిగొన్నప్పుడు మీరు నాకు అన్నం పెట్టారు. దాహం వేసినపుడు మీరు నాకు నీళ్ళిచ్చారు. పరదేశిగా మీదగ్గరకు వచ్చినపుడు నాకు ఆతిథ్యము ఇచ్చారు. అని చదివాడు. మరలా పేజి చివరిలో

హీనస్థితిలో ఉన్న ఈ సోదరులకు మీరు చేశారు కనుక నాకు చేసినట్లుగానే పరిగణిస్తాను మత్తయి 25 అప్పుడు రాత్రి తనకు వచ్చిన కల నెరవేరినట్లుగా మార్టిన్ గ్రహించాడు. రక్షకుడు నిజంగా మార్టిన్ వద్దకు వచ్చాడు మార్టిన్ ఆయనను ఆహ్వానించాడు.

# యేసుప్రభువు మా ఇంటికొచ్చారు 6

గుండాబత్తిని

**17. నాకు వేదాధ్యయన ప్రవేశము**

నాకు వేదాధ్యయన ప్రవేశము కలిగిన తీరు చాలా ఆశ్చర్యకరమైనది. 1995 ప్రాంతములో నాకొక కోరిక అకస్మాత్తుగా మనస్సులో జనించినది. హిందూమతములో ఉన్న ఆధ్యాత్మిక ఔన్నత్యమును గురించి వివరంగా తెలుసుకోవాలి – అనేదే ఆ కోరిక.

ఆకాంక్ష కలిగిన తోడనే, ఆశ్రుత దానికి తోడు కాగా, ఆంధ్ర యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా ఉద్యోగం చేస్తున్న యం. నిర్మలా దేవి ఎం.ఎ, ఎం.యల్.ఐ.యస్సి., యం.ఫిల్. గారిని కలిసి హిందూ మతమును గూర్చి నేర్చుకొనుటకు ఏదైనా ఒక పుస్తకం తెచ్చిపెట్టండి అని అడిగాను. నిర్మలగారు "ముండకోపనిషత్" అనే చిన్న పుస్తకం తెచ్చి ఇచ్చారు. హిందూ మతమును గూర్చి ఏమి తెలియని వారికి, హిందూ మతమును గూర్చి తెలుసు కొనుటకు, ప్రారంభదశలో ఇవ్వదగినది కాదు ఆ పుస్తకము. ఆమె ఎందుకు ఆ పుస్తకము తెచ్చి ఇచ్చారో నాకు అర్థము కాలేదు – ఆనాడు. తర్వాత తెలిసింది అది దేవుని హస్తమని. అడిగిన వెంటనే గౌరవంగా తెచ్చిపెట్టారు కదా! అని చదువసాగాను. ఒక శ్లోకము నన్ను ఆకట్టుకున్నది. దాని వద్దే నిలబడిపోయాను. అదేమిటనగా :

యదాపశ్యః పశ్యతే రుక్మవర్ణం
కర్మారమీశం పురుషం బ్రహ్మయోనిం ।
తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ
నిరంజనః పరమం సామ్యముపైతి ॥

వెలుగు స్వరూపుడై, సృష్టికర్తను గూడ కారణ భూతుడైన, ఆ పరమదేవుని విద్వాంసుడు ఎప్పుడు తెలుసు కుంటాడో, అప్పుడా విద్వాంసుడు, పాప పుణ్యముల బంధకముల నుండి విముక్తుడై, నిరంజనుడై, సర్వోత్తమమైన, ఆ సమాన స్థితిని పొందుతాడు. ముండకోపనిషత్తు 3:1:3

ఇక్కడ ఒక సృష్టికర్త, ఆయనను కూడ కలుగచేసిన మరొక పరమ సృష్టికర్త – ఇద్దరు కనబడుచున్నారు. ఆ దైవ దర్శనము బైబిలు గ్రంథములోనిది. బైబిలు గ్రంథములో సృష్టికర్త యేసుప్రభువు. ఆయనను కూడ కలుగజేసిన పరమదేవుడు – యెహోవా దేవుడు. బైబిలు గ్రంథములోని ఈ సత్యము ఈ ఉపనిషత్తులోనికి ఎలా వచ్చిందా అనే ఆలోచనలో పడ్డాను. అసలు ఉపనిషత్తు అంటే ఏమిటి? ఇంకా ఇలాంటివి ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశాను. నాలుగు వేదాలు, అందులో 108 ఉపనిషత్తులుంటాయని తెలిసింది. తప్పకుండ, ఈ గ్రంథాలలో యేసు ప్రభువును గూర్చిన దర్శనముండి ఉంటుందని నమ్మకము కలిగినది.

**18. వేదాలలో యేసుప్రభువు దర్శనం వెలికి తీయుట**

ఉపనిషత్తులు దొరికాయిగాని, వేద సంహిత దొరుకలేదు. నా అభిలాష ఆవేదన డా॥ కె.ఆర్.రజని శుభాకర్ ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. గారితో విన్నవించాను. డా॥రజనిగారు ఆంధ్ర యూనివర్సిటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫిగా పనిచేస్తున్నారు. వారు ఎ.యు.లైబ్రరీ నుండి హెచ్.హెచ్.విల్సన్ అనవదించిన ఆంగ్లేయ ఋగ్వేదమును తెచ్చి ఇచ్చారు. అందులో మంత్రాలు సంస్కృతములోనే ఇచ్చి, ఆంగ్లేయ అనువాదం ఇచ్చారు. నాకు సంస్కృతము రాదు.

అప్పుడు డా॥ రజనిగారు నన్ను ఆంధ్ర యూనివర్సిటిలో సంస్కృత విభాగములో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీమతి డా॥ ఎం.వి.రమణ పి.హెచ్‌డి. గారికి పరిచయం చేసి, నాకు సహాయం చేయమని కోరారు. నేను ప్రతిరోజు ఆ మేడమ్ గారి దగ్గరకు వెళ్ళి నాకు కావలసిన మంత్రాలను తెలుగు లిపిలోనికి చెప్పించుకొనేవాడిని. ఈ పద్ధతి ఆమెకు, నాకు కూడా చాలా ఇబ్బందిగా ఉంది. నేను వెళ్ళినప్పుడల్లా ఆమె ఖాళీగా ఉండరు కదా! అలా ప్రయసపడుచుండగా – డా॥ దశరథి రంగాచార్య గారి నాలుగు వేదాల తెలుగు అనువాదాలు దొరికాయి. ఆయన సంస్కృత మంత్రము ఇవ్వకుండ వట్టి తెలుగు అనువాదం ఇచ్చుకుంటూ పోయారు. నాకు సంస్కృత మంత్రాలు తెలుగు లిపిలో కావాలి. వేదాల కొరకు తిరుగని స్థలము, అడుగని మనిషి లేరంటే నమ్మలేరేమో గాని – ఇది నిజమే. అవి మాత్రం దొరకలేదు చాలా కాలం.

చివరికి హైదరాబాదులో ఒకచోట – నాలుగు వేదల సంస్కృత మంత్రాలు తెలుగు లిపిలో దొరికాయి. అదే – ఆచార్య మట్టి కృపారెడ్డి ఎం.ఎ., ఎం.ఇడి.

(పిహెచ్.డి.) హైదరాబాద్ గారి చతుర్వేద సంహిత. అది ఈ గ్రంథ రచనకు అతి ముఖ్యమైన పాత్ర వహించినది. దాశరథి రంగాచారిగారి తెలుగు చాలామందికి సరిగ్గా అర్థము కాదు. చాలాచోట్ల ఆయన వాడిన పదాలు అందరికీ తెలియవు. తెలుగు అనువాదము, ఇంగ్లీషు అనువాదం, సంస్కృతము – మూడు దగ్గరపెట్టుకొని ఒకదానితో ఒకటి సరిపోల్చి చూసుకుంటూ వేదాలలోనున్న యేసుప్రభువు దర్శనాన్ని వెలికితీశాను. అదొక పెద్ద యజ్ఞము, యాగమని చెప్పాలి. రాత్రింబగళ్ళు ప్రయాసపడ్డాను.

## 19. వేదాలలో యేసుప్రభువు దర్శనము స్థాపన

వేదాలలో నుండి రకరకాల దర్శనాలను పండితులు ప్రతిపాదించారు గాని, అవన్ని నిలబడక, చివరికి – ఆరు దర్శనాలు నిలబడ్డాయి. వాటినే షడ్దర్శనాలంటారు. కాని వేదాలలో యేసుప్రభువు దర్శనము కూడా ఉందని ప్రపంచానికి తెలియదు. వేదాలను అనువదించి, దానికి వ్యాఖ్యానం వ్రాసిన వారిలో చాలామంది ఇంగ్లీషు వారున్నారు. వారు కూడా యేసుప్రభువు దర్శనాన్ని పట్టుకోలేకపోయారు.

వేదాలలో దేవుని దర్శనమును ఎవరైనా పట్టుకోవచ్చు. కాని యేసుప్రభువు దర్శనమును పట్టుకోవడం కష్టం. వేదాలలో యేసుప్రభువు దర్శనమును పట్టుకోవాలంటే – దేవుడికి, యేసుప్రభువునకు మధ్యగల సంబంధం తెలిసి ఉండాలి. దానిని క్రిస్టాలజి అంటారు. క్రిస్టాలజి తెలిసినవారంతా వేదాలు చదివి ఉండకపోవచ్చు. అందుచేత వేదాలలో యేసుప్రభువు దర్శనం బయటకు రాలేదు. నేను ఈ సత్యాన్ని స్థాపిస్తే – పండిత లోకం ఎంతవరకు ఆమోదిస్తుందో తెలుసుకోవాలనుకున్నాను. అందుచేత ఈ గ్రంథాన్ని తెలుగులో ముద్రించి ఆంధ్రలోని – అన్ని హిందూ దేవాలయాలకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు, విశ్వ విద్యాలయాలకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు మొదలగు ఉన్నత వర్గాలందరికీ పంపాను. ఇదే గ్రంథాన్ని హిందీలోనికి అనువదింపజేసి – హిందీలో ముద్రించి ఉత్తర భారతదేశమందలి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, ప్రధాన మంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, గవర్నర్లకు, యం.పి.లకు, విశ్వవిద్యాలయాలకు, జిల్లా కలెక్టర్లకు, న్యాయమూర్తులకు, ఇంకా ఎందరో ప్రముఖులకు పంపాను. చాలామంది నుండి మంచి స్పందన లభించినది. ప్రముఖులు వ్రాసిన ఉత్తరాలు అన్నింటినీ ఇక్కడ చూపించలేను గాని, రెండింటిని మాత్రం ఇస్తున్నాను. ఆశ్చర్యమేమిటంటే – వేదాలలో యేసుప్రభువు దర్శనం లేదని, నా పరిశోధన, పరిశీలన, అవగాహన తప్పని ఒక్కరు కూడా అనలేదు.

ఇద్దరు ప్రముఖులు – వేదాలలో యేసుప్రభువు దర్శనంపై వ్రాసిన అభిప్రాయాలను పొందుపరిచాను, చూడండి.

శ్రీ భక్తగోవిందం (వై.గోవిందరావు)

జిల్లా జడ్జి, సంగారెడ్డి – 502 001, మెదక్ జిల్లా, ఆం.ప్ర.

మాన్యశ్రీ గుండాబత్తిని దేవదానం గారికి నమస్కరించి వ్రాయునది.

తమరు పంపిన వేదాలలో యేసుప్రభువు దర్శనం గ్రంథం మా చేతుల్లో ఉంది. మీ గ్రంథాన్ని కొంత పరిశీలించిన మీదట ఏదేదో వ్రాయడం కంటే మీ తాత్విక చింతన మీద ఒక 'కవిత' వ్రాసి మీకందించాలని సంకల్పం గలిగింది. అదే "ఏమని రాయాలి" కవిత. బహుశ మీరు అనుకొన్నదానికి ఇది సమాధానం కావచ్చు లేదా కాకపోవచ్చు. అయినా ప్రస్తుతానికి భక్తగోవిందం మీకు సమర్పించే ఈ కవితా పుష్పాన్ని అందుకోండి. ఆనందించండి.

**"ఏమని రాయాలి"**

ఏమని రాయాలి గుండాబత్తిని వారి గుండె దిటవు?
వేదాలలో యేసుప్రభువుని వెదకే దేవదానం మనస్సు నాదం
ఏమని రాయాలి దేవదానం దేవుళ్ళాట వేదవేదాంతాలలో
యేసుప్రభువును దర్శించే యేసుభక్తుని గుండెచప్పుడు
ఏమని రాయాలి పాస్టర్ దానం ప్రాకులాట
కావ్యాలలో శాస్త్రాలలో క్రీస్తు కొరకు చేసే కసరత్తు ఆట
ఏమనిరాయాలి బత్తిన దానం దార్శనిక గ్రంథాల
పరిశీలనాశక్తి, బైబిల్ గ్రంథానుసరణతో
ఏమనిరాయాలి మానవ (దేవ) దానం మానవత్వాన్ని
మతగ్రంథాలలో మాధుర్యం చవి చూసే పాస్టర్ బత్తిన గూర్చి
ఏమి వ్రాసినా, ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది
దేవమానవ దానం తాత్త్వికత మీద
చివరగా, చిట్టచివరగా కొండంత యెదిగిన గుండాబత్తినని
నిండు గుండెతో అభినందిస్తున్నాడీ భక్త గోవిందం

"తథాస్తు"

# సువార్తలలోని యేసు కథ



యేసు శిష్యులు, జనసమూహము కూడా యేసు ఏమి చెబుతాడా? అని చూస్తున్నారు.

"మీరు లేఖనములు, దేవుని శక్తిని ఎరుగకపోవుట వలనే బహుగా పొరపడుచున్నారు. ఈ లోకపు జనులు పెండ్లి చేసుకుంటారు. పెండ్లికి ఇవ్వబడుతారు. కాని వచ్చే యుగానికి చనిపోయిన వారిలో పునరుత్థానమునకు తగినవారి లెక్కలో చేరినవారు పెండ్లి చేసుకోరు. పెండ్లికి ఇవ్వబడరు. వారు చనిపోయి బ్రతికినవారు, దేవుని కుమారులు! వారు దేవదూతల వలె ఉండి అప్పటినుండి ఎన్నడు చనిపోరు.

చనిపోయినవారు సజీవంగా లేస్తారని మోషే కూడ పొదను గురించిన భాగంలో సూచించాడు. ఎలాగంటే అతడు ప్రభువును అబ్రాహాము దేవుడు, ఇస్సాకు దేవుడు, యాకోబు దేవుడు అని పిలిచాడు. ఆయన చనిపోయిన వారి దేవుడు కాడు జీవిస్తున్న వారి దేవుడు. ఆయన దృష్టిలో అందరు సజీవులు" అని విడమరచి చెప్పాడు.

ఈ లోకములో వివాహవ్యవస్థ కేవలం మానవ జాతి విస్తరణ కొరకే ఏర్పడింది. కాని చనిపోయిన వారికి, పునరుత్థానమైన వారికి ఈ బాధ్యత లేదు.

పరిసయ్యులు, శాస్త్రులు మోషే ధర్మశాస్త్రాన్ని 240 గొప్ప ఆజ్ఞలుగాను, 365 చిన్న ఆజ్ఞలుగాను విభజించు కున్నారు. అందువలన పామర జనము తికమకపడి ప్రతివానికి ఏ ఆజ్ఞ ఇవ్వబడుతుందోనని భయంతో వీరి దగ్గరకు వచ్చి సందేహాన్ని నివృత్తి చేసుకొనేవారు. ఉదాహరణకి విశ్రాంతి దినమున పొలములో కంకులు కోసి చేతిలో పెట్టుకొని గింజలు రాలేటట్లు నలిపి గింజలు తినినా అది పంట నూర్పిడి కిందకు వస్తుంది అని చెప్పేవారు. ఇటువంటి సందర్భాలను తీసుకొని వారిలో వారు ఎక్కువ సమయం బేధాలు తీర్చుకోవడానికి వాదించుకొనేవారు.

ఇప్పుడు వారు యేసు వద్దకు వచ్చారు. వారిలో బాగా చదువుకున్నవారు, ఒక శాస్త్రి "ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనది ఏది? అని అడిగాడు. యూదులు – దేవునికి భయపడినవారు ఆ భయానికి తగినట్టుగా లేనిపోని ఆజ్ఞలను వారి వంశపారంపర్యాచారములో ఇముడ్చుకున్నారు. ఇవన్నీ ఇతరులకు చెప్పడానికేగాని వారు ఆచరించడానికి పూనుకొనరు. కాని దేవుని ప్రేమించడం అంటే వారికి తెలియదు.

యేసుప్రభువు ఆ శాస్త్రితో "ఓ ఇశ్రాయేలు! వినుము. మన దేవుడైన అద్వితీయ ప్రభువును నీవు పూర్ణహృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలె నననదియే ప్రధానమైన ఆజ్ఞ. రెండవది – నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింప వలెననునది. వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదు" అని చెప్పాడు. అప్పుడు ఆ శాస్త్రి "బోధకుడా! బాగుగా చెప్పితివి. ఆయన అద్వితీయ దేవుడనియు ఆయన తప్ప మరొక దేవుడు లేడనియు నీవు చెప్పిన మాట సత్యమే. పూర్ణ హృదయముతోను పూర్ణ వివేకముతోను పూర్ణ బలముతోను ఆయనను ప్రేమించుటయు, ఒకడు తన్ను వలె తన పొరుగువానిని ప్రేమించాలి. సర్వాంగ హోమము కంటెను బలుల కంటెను అది మేలు" అని చెప్పాడు.

అతడు వివేకముగా ఉత్తరమిచ్చెనని యేసు గ్రహించి "నీవు దేవుని రాజ్యమునకు దూరముకాలేవు" అని చెప్పాడు.

యేసును ఇంకా ఎన్నో ప్రశ్నలు అడగాలనుకొని వచ్చిన వారందరు ఇక ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. కాని యేసు ఇప్పుడు వారిని వేదాంత పరమైన ఒక ప్రశ్న అడగబోతున్నాడు.

"క్రీస్తు దావీదు కుమారుడని శాస్త్రులు చెప్పు చున్నారే, దావీదు పరిశుద్ధాత్మవలన ఏమి చెప్పాడంటే – నేను నీ శత్రువులను నీకు పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడివైపున కూర్చుండుము అని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను కదా! క్రీస్తు ఏలాగు దావీదు కుమారు దయ్యాడు?" అని వారినడిగాడు. జనసమూహము యేసు

మాటలను ఎంతో సంతోషంగా వింటున్నారు. ఇప్పుడు ప్రజలవైపు, తన శిష్యులవైపు చూస్తూ "ధర్మశాస్త్ర పండితుల విషయమై జాగ్రత్త! పొడుగాటి అంగీలు తొడుక్కొని తిరగడం, వీధుల్లో వందనాలు అందుకోవడం, సమాజ కేంద్రాలలో అగ్రస్థానాలు, విందులలో ముఖ్యస్థానం వారికిష్టం. విధవరాండ్ర ఇండ్లను దిగమ్రింగేవాళ్ళు కూడా వీరే! వారు దీర్ఘప్రార్థనలు చేస్తారు. వారు మరీ కఠినమైన శిక్ష పొందుతారు" అన్నాడు.

"ధర్మశాస్త్ర పండితులు, పరిసయ్యులు మోషే స్థానంలో కూర్చుని ఉన్నారు గనుక వారు మీకు చెప్పేదంతా అనుసరించి పాటించండి గాని వారు చేస్తున్నట్లు చేయకండి. ఎందుకంటే వారు తాము చెప్పినట్లు చేయరు. వారు పెద్ద బరువులు కట్టి మనుష్యుల భుజాలమీద ఉంచుతారు గాని వాటిని తొలగించడానికి తమ చేతివ్రేళ్ళను కూడా కదిలించరు. వారు చేసేదంతా మనుష్యులు చూడాలనే చేస్తారు. మీరైతే రబ్బీ అని పిలిపించుకోకండి. మీకు ఉపదేశకుడు ఒక్కడే. ఎవరిని తండ్రి అనకండి. ఒక్కడే మీ తండ్రి – ఆయన పరలోకంలో ఉన్నాడు. అంతేకాక మీరు గురువు అని పిలిపించుకోకండి. క్రీస్తు ఒక్కడే మీకు గురువు. మీలో అందరికంటే ముఖ్యుడు మీకు సేవకుడై ఉండాలి.

తనను గొప్ప చేసుకొనేవారు తగ్గించబడడం, తగ్గించుకునేవాడు గొప్పచేయబడడం జరుగుతుంది" అని పరిసయ్యులవైపు చూస్తూ "అయ్యో ధర్మశాస్త్ర పండితులారా! పరిసయ్యులారా! మీరు కపట భక్తులు. మీకు శిక్ష తప్పదు. ఎందుకంటే మీరు మనుష్యులకు పరలోకరాజ్యం మూసి వేస్తారు. దానిలో మీరు ప్రవేశించరు. ప్రవేశింప బోయేవారిని ప్రవేశింపనీయరు. మీరందరు ఒకరిని మీ మతంలో చేర్చడానికి సముద్రం మీద, భూమి మీద ప్రయాణం చేస్తారు. కాని అతడు అందులో చేరిన తర్వాత అతణ్ణి మీకంటే రెండింతలుగా నరకప్రాయుడ్ని చేస్తారు" అన్నాడు. ఈవిధంగా ఎన్నో విషయాలలో పరిసయ్యులను శాస్త్రులను వారి క్రియలకు శిక్ష తప్పదని చెప్పాడు.

చివరిలో "యెరూషలేములో చంపబడిన నీతి మంతుల రక్తాపరాధము మీమీదకు వస్తుంద"ని చెప్పి "యెరూషలేముమా! యెరూషలేమా! ప్రవక్తలను చంపుచూ నీ యొద్దకు పంపబడినవారిని రాళ్ళతో కొట్టుచు నుండుదానా! కోడి తన పిల్లలను రెక్కలక్రిందకు ఏలాగు చేర్చుకొనునో అలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి.

ఇదిగో మీ ఇల్లు మీకు విడువబడియున్నది. ఇది మొదలుకొని ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాకని మీరు చెప్పువరకు నన్ను చూడరని నీతో చెప్పు చున్నాను" అన్నాడు.

ఈ మాటలు వింటున్న దేవాలయాధికారులు, పరిసయ్యులు శాస్త్రులు కోపంతో ఊగిపోయారు. పండుగ జనం దేవాలయంలో ఉన్నారు కనుక వారు యేసును ఏమి చెయ్యలేరు. యేసు వారి మధ్యలో నుండి తన శిష్యులతో కలసి నడచి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అన్యజనుల స్థలములో నుండి స్త్రీల విభాగములోకి నడిచాడు. తన ఆఖరి ప్రసంగము యెరూషలేములో ముగిసిపోయింది. ఆయన ఆఖరుసారిగా అంతా కలియ జూచాడు. స్త్రీల విభాగములో నుంచి ప్రక్కగా వచ్చి కూర్చున్నాడు.

అక్కడ గోడవారగా పైన రంధ్రము చేసి, గరాటు వంటివి పెట్టిన పదమూడు చందా పెట్టెలు అక్కడ ఉన్నాయి. దేవునికి కానుక తెచ్చిన వారు ఆ గరాటులో చందా వేస్తే పెట్టెలోకి వెళ్ళిపోతుంటుంది. స్త్రీల విభాగమునకు, అన్యజనుల విభాగమునకు మధ్యలో పెట్టబడిన చందా పెట్టెలో జనం చందా వేయడం చూస్తున్నాడు. ధనవంతులైన వారు ఎక్కువగా డబ్బు వేస్తున్నారు. అలా వేసేటప్పుడు వారు దంభముగా జనం చూసేటట్లు వేస్తున్నారు. అయితే వారి మధ్యలో ఓ బీద వస్త్రధారియైన విధవరాలు ఒదిగి ఒదిగి రావడం ప్రభువు చూశాడు. ఆమె చాటుగా తన చేతిలోని రెండు పైసలు ఆ పెట్టెలో వేసి కదిలిపోవడం చూసాడు. శిష్యులందరికి సైగ చేశాడు. వారు ప్రభువుకు దగ్గరగా వచ్చారు.

# North East West South వార్తలు

## పాకిస్తాన్ బాలికపై దైవదూషణ కేసు కొట్టివేత

**నవంబర్ 20, పాకిస్తాన్ :** 14 సంవత్సరాల రిమ్షామసి అనే అమ్మాయిపై ఆమె పొరుగింటి స్త్రీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గత సంవత్సరం ఆగష్టులో ఇస్లామాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాలు పరిశీలిస్తే రిమ్షామసి ఖురాన్‌లోని కొన్ని పేజీలను తగులబెట్టిందని అది దైవదూషణ శిక్ష క్రిందకు వస్తుందని తెలిసింది. రిమ్షాకు వ్యతిరేకంగా స్థానిక మహిళ మరియు హఫీజ్ మహ్మద్ ఖలీద్ ఖిస్తి అనే ముల్లా ప్రణాళిక రూపొందించినట్లు తెలియవచ్చింది. ఖిస్తి ఖురాన్‌లోని పేజీలు తగులబెట్టి వాటిని ఆధారాలుగా ఉపయోగించడానికి రిమ్షా ఇంటి దగ్గర చెత్తబుట్టలో పడవేసినట్లు దర్యాప్తులో తేలింది.

రిమ్షా ఇంటివద్ద అరెస్ట్ సమయంలో నేరపూరిత వాతావరణం ఏది లేదని రిమ్షాకు అరెస్ట్ చేసిన పోలీస్ అధికారి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఇస్లామాబాద్ హైకోర్టు రిమ్షాపై కేసును కొట్టివేసింది. అయినప్పటికి బాలికకు ఆమె కుటుంబానికి రక్షణ చాలా అవసరమున్నది. వారు ఇప్పటికే అజ్ఞాతంలోనికి వెళ్ళిపోయినట్లు తెలియవచ్చింది. రిమ్షా తరపున వాదించిన లాయర్లు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలియవచ్చింది.

రిమ్షా కుటుంబం వారు నివసించే స్థలానికి మరలా వెళ్ళలేరు. ఆ ఊరికి కూడా వెళ్ళలేరని మానవ హక్కుల కార్యకర్త తాహిర్ అబ్దుల్లా అన్నారు. ఎవరైనా బాలిక కోసం పొంచి వుండే ప్రమాదం ఉందని అన్నారు.

పాకిస్తాన్‌లోని దైవదూషణ చట్టాన్ని ఉపయోగించి అమాయకులను శిక్షిస్తున్నట్లు అంతర్జాతీయ మత స్వాతంత్ర్య సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం 16మంది చంపబడటానికి సిద్ధంగా ఉన్నారని, మరొక 20 మంది యావజ్జీవ ఖైదు అనుభవిస్తున్నట్లు తెలియవచ్చింది.

సేకరణ : బిబిసి, ది గార్డియన్, అంతర్జాతీయ మత స్వాతంత్ర్యము మీద ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల సంస్థ సౌజన్యంతో.

## సోమాలియాలో రాజ్యమేలుతున్న కరువు

**సోమాలియాలోని** కొన్ని ప్రాంతాలను ఐక్యరాజ్యసమితి కరువు ప్రాంతాలుగా గుర్తించినది. కాని సోమాలియా తిరుగుబాటు దారులు కరువులేదని చెబుతున్నారు. పోషకాహార లోపంతో బక్కచిక్కిన పిల్లలు దక్షిణ సోమలింగం నుంచి మేఘదేషుకు వలస వెళ్ళుచున్నారు. ఈ ప్రాంతములో 10 మిలియన్‌ల ప్రజలు తీవ్ర కరువు పరిస్థితులను చవిచూస్తున్నారు. వేలమంది ప్రజలు ఇప్పటికే ఆకలి చావులకు గురైనారు. శరణార్థి శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా పెద్ద మొత్తంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతారని ఊహిస్తున్నారు. మీరి కొరకు దయచేసి ప్రార్థించండి. సహాయం చేయండి. మీ విరాళాలను **www.unhcr.org/emergency/somalia/global-landing.html** కు పంపించవచ్చును.

సేకరణ : 'దీవెన' పత్రిక నుంచి...